

దళిత బంధు కోసం దళితుల రాస్తారోకో

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామంలో దళిత బంధు ఉన్నవాళ్లకే ఇస్తున్నారంటూ రోడ్డెక్కిన దళిత కుటుంబాలకు సంఘీభావంగా బీజేవైఎం అధ్యక్షులు గుర్రం శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రతాప్‌రెడ్డి సర్పంచులకు ఎంపీటీసీలకు గులాంగిరి చేసిన వాళ్లకు మాత్రమే దళితబంధు పేర్లు రాశారని, నిజమైన అర్హులకు దళితబంధుకు ఆమడ దూరం ఉంచారన్నారు. దళితులపై వివక్ష చూపుతున్న కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీకి గజ్వేల్ గడ్డ నుంచి పతనం మొదలవుతుందని, రాష్ట్రంలో దళితుల ఉసురుపోసుకున్న ఏ ప్రభుత్వం నిలబడలేదని హెచ్చరించారు. దళిత బంధు రాయడంలో సర్పంచులు ఎంపిటిసిలు లక్షల రూపాయలకు కమిషన్ కోసం ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు ఉండవన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట స్వామి, హరికృష్ణ చారి, దుబ్బీట కనకయ్య, కుంటిబక్కుల శ్రీకాంత్, కర్నే ప్రభాకర్,కిష్టయ్య, చంద్రమౌళి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

నవతెలంగాణ 1

బుధవారం 16 ఆగస్టు 2023

కార్యకర్తలకు ఫలహారం

- దళితబంధు మాకెందకియ్యరని నిలదీస్తున్న పేద దళితులు
- సీఎం ఇలాకాలో ప్రశ్నిస్తే దాడులు, కేసులు
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు
- సీఎం దిష్టిబొమ్మల దగ్ధం, సర్పంచ్‌ల ఇళ్ల ముట్టడి
- ఎమ్మెల్యేల కనుసన్నల్లో జాబితాలకు ఒకే చెబుతున్న వైనం

దళితబంధు పథకం అధికార పార్టీ కార్యకర్తలు, అనుచరులకు ఫలహారంగా మారింది. అర్హులైన పేద దళితులకు మాత్రం అందని ద్రాక్ష అవుతోంది. సీఎం కేసీఆర్ ఇలాకాలో దళిత బంధు మాకెందుకియ్యరని నిలదీసినందుకు దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా దళితబంధు కోసం ఆందోళనలు జరుగుతున్నాయి. దళితులు కేసీఆర్ దిష్టిబొమ్మల్ని దహనం చేస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీలను నిలదీస్తూ వాళ్ల ఇళ్లను ముట్టడిస్తున్నారు. ఎమ్మెల్యేల కనుసన్నల్లో దళితబంధు లబ్ధిదారుల జాబితాలు తయారవుతున్నాయి. పక్కా గులాబీ మార్క్ సెలెక్షన్ జరుగుతుండడంతో అర్హులైన పేదలు లబోదిబోమంటూ కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్థిక వెనుకబాటు, సామాజిక వివక్ష, అణచివేతకు గురవుతున్న దళితు సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం 'దళిత బంధు' అనే సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని దళిత కుటుంబాల్లో ఆర్థిక సాధికారత, స్వావలంబన సాధించే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. దళితులు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందేందుకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. 2021 ఆగస్టు 5న సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న యాదాద్రిభువనగిరి జిల్లాలోని వాసాలమర్రి గ్రామం నుంచి దళిత బంధు పథకాన్ని ప్రారంభించారు. మొదటి విడత నియోజకవర్గానికి ఒకటి రెండు గ్రామాల్ని ఎంపిక చేసి వంద శాతం గ్రౌండింగ్ చేశారు. దీంతో ఏ సమస్య రాలేదు. రెండో విడత అమలు కోసం 2023-24 బడ్జెట్‌లో రూ.17700 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ప్రత్యేక యాప్ ద్వారా రిజిస్ట్రేషన్, అప్రూవల్ ప్రక్రియను పూర్తి చేయాలని బావించినప్పటికీ దానిని పక్కన పెట్టేశారు. ఎన్నికల వాతావరణం ఏర్పడడంతో పక్కా గులాబీ మార్క్ ఎంపికలకు ప్రాధాన్యత ఇస్తుండడంతో పేదలైన దళితుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న దళితులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ..! గతంలో వివిద పథకాల్లో లబ్ధిపొందినోళ్లు, ఆర్థికంగా ఉన్న వాళ్లు, అధికార పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధుల అనుచరులు, బంధు మిత్రులకు మాత్రమే లబ్ధిదారుల జాబితాల్లో చోటు లభిస్తోంది.



యాప్ లేదు అంతా గోప్యమే

దళిత బంధు పథకాన్ని రెండో దశ అమల్లో మరింత పారదర్శకత ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా ప్రక్రియను చేపట్టాలని బావించింది. రిజిస్ట్రేషన్, అప్రూవల్ అంతా యాప్ ద్వారానే చేయాలనుకున్నారు. కానీ..! అంత పారదర్శకంగా అమలు చేస్తే అధికార పార్టీ అనుచరులకు అవకాశం దక్కదనే అభిప్రాయంతో యాప్‌లేకుండా కనీసం దరఖాస్తుల్ని స్వీకరించకుండానే నేరుగా ఎమ్మెల్యేలు లబ్దిదారుల్ని ఎంపిక చేస్తున్నారు. ఏ స్కీంకైనా దరఖాస్తు చేసుకున్నాక పరిశీలించి అర్హుల్ని ఎంపిక చేస్తారు. దళిత బంధులో మాత్రం స్థానిక బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, ఎంపీపీలు, గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, చైర్మన్ పార్టీ నాయకులు సిఫార్సు చేసిన పేర్లను ఎమ్మెల్యేలు ఫైనల్ చేసి అధికారులకు జాబితా పంపుతున్నారు. ఎమ్మెల్యేలు ఫైనల్ చేసిన జాబితాను గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు సంబంధిత లబ్దిదారులకు ఫోన్లు చేసి రేషన్, ఓటరు, ఆధార్ కార్డులు, కుల, నివాస పత్రాలు తీసుకుని యూనిట్‌ను ఎంపిక చేస్తున్నారు.

మాకెందుకియ్యరంటూ నిలదీతలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దళిత బంధు అనర్హుల కిస్తున్నారంటు నిలదీస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇలాకైనా గజ్వేల్ నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజ్ఞాపూర్ మండలం దౌలాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలకే దళిత బంధు ఇచ్చారని, అర్హులైన పేదలకివ్వలేదని



వందలాది మంది దళితులు ధర్నా చేశారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జగదేవ్‌పూర్ మండలంలో బీజీ వెంకటాపురంలో అర్హులైన దళితులకెందుకివ్వలేదని మునిగడప ఎంపీటీసీని ప్రశ్నించినందుకు యాదగిరి, సురేష్ అనే యువకులపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టడంతో యాదగిరి దవుడ పగిలిపోయింది. తిమ్మాపూర్‌లో వందలాది మంది దళితులు సర్పంచ్ ఇంటిని ముట్టడించారు. తీగుల్ గ్రామంలో 20 యూనిట్లు మంజూరైతే అర్హులకెవ్వరికీ ఇవ్వలేదంటూ సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కొండపాక మండంలోని తిప్పారంకు చెందిన వందలాది మంది దళితులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అంకిరెడ్డిపల్లిలోనూ నిరసన తెలిపారు. మద్దురు, మద్దిగూడ, చేర్యాల మండలంలోని ఐనాపూర్‌లో నిరసన వ్యక్తం చేశారు. సంగారెడ్డి నియోజకగర్గంలో అనర్హులు, పార్టీ కార్యకర్తలకే దళిత బంధు ఇస్తున్నారని పలు గ్రామాల దళితులు కలెక్టరేట్‌కు వచ్చి ధర్నాలు చేశారు. సదాశివపేట మంలంలోని మాచిరెడ్డిపల్లి 80 కుటుంబాలుంటే 11 మందికే, బబిల్‌గాంకు చెందిన 300 కుటుంబాలుంటే 10 మందికే దళిత బంధు ఇచ్చారని వందలాది మంది కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అంతకు ముందు కంది, సంగారెడ్డి మండలంలోని పలు గ్రామాల నుంచి కూడా ధర్నాలు చేశారు. ఆందోల్ నియోజకవర్గంలో సీఎం దిష్టిబొమ్మల్ని దగ్ధం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో అర్హులకివ్వలేదంటూ 9 రోజులుగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్దిపేట నియోజకవర్గంలో బూరుగుపల్లిలో 70 కుటుంబాలుండగా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్థికంగా ఉన్న వాళ్లకే ఇస్తుండంతో మిగతా వాళ్లు ప్రశ్నించారు. సర్పంచ్‌ను అడిగితే పట్టించుకోలేదు. దీంతో కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. అయినా స్పందన లేకపోవడంతో మంత్రి హరీశ్‌రావును కలిసి విన్నవించారు. ఈ నెల 16న మాట్లాడుదాం అన్ని చెప్పారు. ఇంతో ప్రశ్నిస్తున్న వాళ్లల్లో డేవిడ్ అనే యువకుడి గట్టిగా మాట్లాడుతుండడంతో దళిత బంధు విషయంలో వేధిస్తున్నాడంటూ అతనిపై పోలీస్ స్టేషన్‌లో కేసుపెట్టారు. నంగురూ మండలంల రాజుగోపాలపేటలో దళితులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఇలా మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలోనూ దళితులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు.

ఆస్క్ ఎడ్యుకేషన్ సొసైటీ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలో అమత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని రిటైర్డ్ ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. ఆస్క్ సొసైటీ ఆవరణలో మంగళవారం నూతనంగా నిర్మించిన ప్రొఫెసర్ కంచె ఐలయ్య షెపర్డ్ ఆడిటోరియంను కంచె ఐలయ్య, ఆస్క్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్లు భరత్, పావని, మంజుల, డాక్టర్ సాకే భారతి తదితరులు కలిసి ప్రారంభించారు. ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నిరుపేద కుటుంబం నుండి కష్టపడి చదువుకొని డాక్టరేట్ సాధించిన సాకే భారతి ని అందరూ ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఆస్క్ ఎడ్యుకేషన్ సొసైటీ కుటుంబ సభ్యులు బీఎస్పీ రాష్ట్ర ఇంచార్జ్ బాలయ్య ప్రొఫెసర్ సుదర్శన్ మణికంఠ అడ్వకేట్ శ్రీకాంత్ కుమార్ మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ బుచ్చిరెడ్డి, రాజు యాదవ్, కిష్ట, లక్ష్మణ్, ఐలేష్, రవికుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సహాయకులకు పేస్కేలు కల్పించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్



నవతెలంగాణ-పటాన్‌చెరు: గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అందించి వారిని వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపిక చేసిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వీఆర్ఏలతో ఎమ్మెల్యే మంగళవారం సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగులు ఉండకూడదని సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పదోన్నతి కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. పలువురు వీఆర్ఏలు మాట్లాడుతూ.. ఏడాది క్రితం తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 80 రోజులపాటు నిరవధిక సమ్మె చేసిన సమయంలో దసరా పండుగ వస్తే ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన గొప్ప మనసున్న నాయకుడు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అని గుర్తు చేశారు. భవిష్యత్తులోను తమ సమస్యల పరిష్కారానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం పలువురు విఆర్ఏలకు నియామక పత్రాలు అందజేశారు. విఆర్ఏలతో కలిసి ఎమ్మెల్యే భోజనాలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీలు దేవానందం, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసిలు కుమార్ గౌడ్, సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నాయకులు బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నగేష్, షేక్ హుస్సేన్, రాజేష్, రాజన్ సింగ్, వీఆర్ఏల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో ముందడుగు





- వ్యవసాయం పండగైంది
- నీళ్లు, నిధులు, నియామకాల సాకారం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు
- పరేడ్ గ్రౌండ్స్‌లో మంత్రుల జెండావిష్కరణలు
- వివిధ శకటాలు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు
- రెపరెపలాడిదన మువ్వన్నెల జెండా
- సంగారెడ్డి మహమూద్ అలీ, సిద్దిపేటలో హరీశ్‌రావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'తెలంగాణ ఉద్యమ ట్యాగ్‌లైన్ అయిన నీళ్లు, నిధులు, నియామకాలు అనే లక్ష్యాన్ని చేరుకున్నాం. అభివృద్ధి, సంక్షేమంలో ముందడుగు సాధించాం. 40 ఏళ్ల స్వరాష్ట్ర కళను కేసీఆర్ సాకారం చేశారు. గోదావరి జలాల్ని పంట పొలాల్లో పారిస్తున్నాం. మెట్రో నగరాల్లోనే కాకుండా సిద్దిపేట, సంగారెడ్డిలోనూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు లభిస్తున్నాయి. అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నాం. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటు పడుతున్నాం' అని రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ, ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పెరేడ్ గ్రౌండ్‌లో మహమూద్ అలీ, సిద్దిపేట పెరేడ్ గ్రౌండ్‌లో హరీశ్‌రావు జాతీయ జెండాను ఎగుర వేశారు. సంగారెడ్డి మహమూద్ అలీ మాట్లాడుతూ వ్యవసాయం పండగగా మారిందన్నారు. కేసీఆర్ అపర భగీరథుడిలా కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి గోదావరి జలాల్ని పొలాలకు పారిస్తున్నాడన్నారు. సంగారెడ్డి జిల్లాలో 6.60 లక్షల ఎకరాల్లో పంటలు పండుతున్నాయన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్ నియోజకవర్గాలకు సాగునీరు ఇచ్చేందుకు సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు ఎంతో దోహద పడతాయన్నారు. మెడికల్, నర్సింగ్ కళాశాల ఏర్పాటు, అన్ని నియోజకవ్గాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్ని అత్యాధునీకంగా తీర్చిదిద్దడం ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందుతుందన్నారు. పారిశ్రామికంగా సంగారెడ్డి జిల్లా ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాల్ని అమలు చేస్తున్నామన్నారు. దళిత బంధు, బీసీ కుల వృత్తులు, మైనార్టీలకు లక్ష ఆర్థిక సహాయం, ఆసరా పింఛన్లు, రైతు బంధు, బీమా, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ రమణకుమార్ పాల్గొన్నారు.

సిద్దిపేట ముఖ చిత్రం మురిసిపోతుంది: హరీశ్‌రావు

40 ఏళ్ల స్వరాష్ట్ర ఆకాంక్షను కేసీఆర్ ఉద్యమం ద్వారా సాధించడం ద్వారానే సిద్దిపేట జిల్లాగా ఏర్పడిందని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు సాధించుకోవడం ద్వారా తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలుస్తుందన్నారు. గోదావరి జలాల్ని సాధించడం ద్వారా జిల్లా సస్యశ్యామలం అయ్యిందన్నారు. రోడ్లు విస్తరణ, రైలు మార్గం ఏర్పాటు, మెడికల్ కళాశాల, ఐటీ హబ్, పార్కుల అభివృద్ధితో సిద్దిపేట ముఖ చిత్రం మురిసిపోతుందన్నారు. సమైక్య రాష్ట్రంలో వ్యవసాయం దండగ అంటే కేసీఆర్ పండగ చేసి చూపారని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలో రైతు బంధు కింద రూ.3011 కోట్ల రూపాయల్ని రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 81565 మంది రూ.418 కోట్ల లక్ష లోపు రుణాల్ని మాఫీ చేశామన్నారు. మెట్రో నగరాల్లో లభించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్ని సిద్దిపేటలోనే సృష్టించగల్గుతున్నామన్నారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, సీపీ స్వేత పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేట్ సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండా పండగ జరిగింది. మూడు జిల్లా కేంద్రాల్లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. అదే విధంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు చూపరుల్ని ఆకట్టుకున్నాయి.

నవ తెలంగాణ - సిద్దిపేట: పట్టణం భారత్ నగర్‌లోని శ్రీవాణి టెక్నో స్కూల్ లో మంగళవారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాసాల వెంకట లింగం పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీవాణి టెక్నో స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్ సత్యం మాట్లాడుతూ మనమందరము ఇతర దేశాల బానిసత్వం నుండి విముక్తులయ్యమని తెలిపారు. పాఠశాల నిర్వహించిన ఎస్సే రైటింగ్, వ్యాసరచ , ఆటల పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతి అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని ఏన్సాన్పల్లి ,పొన్నాల, బొగ్గులోని బండ ,మిట్టపల్లి ,ఎల్లుపల్లి, బట్టి రామన్నపల్లి గ్రామాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చిన్నారులు వేసిన జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. సిద్దిపేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) రీజినల్ కార్యాలయం ఎదుట రీజనల్ మేనేజర్ అరుణ్ జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా పార్టీలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: అక్కన్నపేట మండల కేంద్రంలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సంజీవ్ కుమార్ జెండా ఎగరవేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సాంబరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు. బీ ఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెసర సాంబరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య జెండా ఆవిష్కరించారు. గౌరవెల్లి గ్రామం నెహ్రూ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన సంఘ భవనం ముందు పదవ వార్డు సభ్యులు పాంద్రాల దాము జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొమ్ముల భాస్కర్, జంగపెల్లి రాజావీరు, కనుకయ్య, గొల్లపల్లి శ్రీనివాస్, జంగపల్లి రాజు, గడ్డం బాలయ్య, బైరగోని మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ ములుగు: భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ములుగు గ్రామపంచాయతీ వద్ద బట్టు మాధవి అంజిరెడ్డి, ములుగు పిఎసిఎస్ లో బట్టు అంజిరెడ్డి, ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ లావణ్య గౌడ్, వంటిమామిడి మార్కెట్ లో చైర్మన్ జహంగీర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డిలు త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి జయమ్మ అర్జున్ గౌడ్ రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్ రెడ్డి రైతు సమన్వయ అధ్యక్షులు నరసింహారెడ్డి ఎంపిటిసిలు సర్పంచులు పిఎసిఎస్ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు



















తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్: జిల్లా అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ అవార్డు ప్రకటించినా సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ కొండపాక : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కొండపాక కుకునూరుపల్లి మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల నందు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఉత్సవాలను నిర్వహించారు. గ్రామపంచాయతీలు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు నగదు పురస్కారాలను చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో రామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, సర్పంచ్ మాధురి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట: అక్కన్నపేట మండలం గౌరవెల్లి, తెనుగుపల్లి, గుడాటిపల్లి అంగన్వాడీ కేంద్రాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెనుగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ రాజేశ్వరి జెండా ఆవిష్కరించారు. గౌరవెల్లి లో టీచర్ లక్ష్మీ జెండా ఆవిష్కరించారు. అలాగే రామవరం అంగన్వాడీ కేంద్రంలో టీచర్ అనిత జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : ప్రతి ఒక్కరికి దేశభక్తి ఎంతో ముఖ్యమని తహసిల్దార్ గోవర్ధన్, మీరుదొడ్డి ఎస్ఐ నరేష్ అన్నారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ గోవర్ధన్, వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏవో మల్లేశం, మండల సమైక్య కార్యాలయం ముందు ఏపీఎం కృష్ణారెడ్డి, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ప్రభుదాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట డాక్టర్ సుల్తానా, తో పాటు వివిధ గ్రామాల్లో సర్పంచులు ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు త్రివర్ణ జెండాలను ఎగరవేశారు.

నవతెలంగాణ-చేర్యాల : విద్యతోనే ఏదైనా సాధించవచ్చని విశ్రాంత రోడ్లు భవనాల శాఖ జిల్లా అధికారి ముస్త్యాల బాల నర్సయ్య అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రం పెద్దమ్మ గడ్డలోని జిల్లా పరిషత్ (బాలుర) పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం రూ. 25 వేల విలువగల స్టడీ మెటీరియల్‌ను బాల నర్సయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను చేరాలన్న, లక్ష్యాన్ని చేదించాలన్న, ఆశయాలు నెరవేర్చుకోవాలన్న, సమ సమాజం నిర్మాణం జరగాలన్న కేవలం విద్యతోనే సాధ్యమని తెలిపారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని హెచ్ఎం ఎలికట్టె అయిలయ్య ఆవిష్కరించారు. అనంతరం బాల నర్సయ్య కు శాలువా కప్పి ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుడ్ల బాబు, ఎస్ఎంసి చైర్మన్లు చుంచు అశోక్, రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా శాఖల అధికారులు, నాయకుల చేతులమీదుగా జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం, ఆటో యూనియన్, పద్మశాలీ సేవా సంఘం, అంగన్‌వాడీ సెంటర్‌లలో, ఐకెపీ కార్యాలయంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో, మండల పరిషత్ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలతో పాటు వివిధ కార్యాలయాలలో ఆయా అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, ఎంపీటీసీలు ఖమ్మం స్వరూప, పూల విజయ బాలయ్య, కోనె శేఖర్, వేముల శ్రీనివాస్, ఎంపీడీవో మధుసూదన్, తహశీల్దార్ సురేఖ, రైతుబంధు కోకన్వీనర్ మండల అధ్యక్షుడు పేర్యాల రాజేశ్వరరావు, డాక్టర్ నిమ్రా, ఏవో భోగేశ్వర్, మండల యూత్ ప్రెసిడెంట్ జాలిగం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ రాయపోల్: 77 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ వేడుకలు రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. రాయపోల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జహీర్ మొయినుద్దీన్ , పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్సై కృష్ణంరాజు , ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, ఐకెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షురాలు శ్యామల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి మహారాజు, రైతు వేదిక వద్ద ఏఈవో ప్రశాంత్, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు అబ్దుల్, కేజీబీవీ పాఠశాల వద్ద ఎస్ఓ సుగంధ లత, అంగన్వాడి సెంటర్ల వద్ద అంగన్వాడి టీచర్లు,



యువజన సంఘాల కార్యాలయాల వద్ద సంఘాల అధ్యక్షులు, పార్టీ కార్యాలయ వద్ద పార్టీల అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఎంపీడీవో మునయ్య, ఏపీఎం దుర్గాప్రసాద్, ఎంపీఓ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, కోఆప్షన్ సభ్యులు పర్వేజ్,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు రంగారెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ దౌల్తాబాద్ : 77స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్ తో పాటు అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మొదలుకొని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను మండల వ్యాప్తంగా జాతీయ పథకాన్ని ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగాధరి సంధ్య అన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

నవతెలంగాణ-తొగుట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించామని మండల కురుమ సంఘం అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దేవనూరి పోషయ్య తెలిపారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట గ్రామంలో విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.2 వేలు, రెండో బహుమతి వెయ్యి, మెమెంటోలు అందించామన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.





విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

నవతెలంగాణ-జహీరాబాద్



విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తన్నీరు హరీశ్‌రావు హామీ ఇచ్చారని విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక కార్యాలయం పై జండా ఎగరవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే సంఘ భవన నిర్మాణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. సంగమేశ్వర్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగ ఫలమే ఈ స్వాతంత్ర్యమని.. వారిని స్మరిస్తూ జీవన విధానాన్ని అమలు చేయాలన్నారు. నారాయణ రెడ్డి యోగా గురువు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్యవంతులై ఉండాలని.. ప్రతీ ఒక్కరూ యోగా చేయాలన్నారు. సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల అడిగిన సందేహాలను ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ రాజేందర్ రావు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీ బస్వరాజు, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మహమ్మద్ గౌరి,నర్సిములు, బాగా రెడ్డి, బాబు రావు, మండల శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఝరాసంగం



మండల కేంద్రంలోని రెవెన్యూ-సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మంగళవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు హాజరై.. 59 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ ఉమాకాంపాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాచయ్య స్వామి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బి జగదీశ్వర్, తహసిల్దార్ సంజీవరావు, ఎంపీడీవో సుజాత, డిప్యూటీ తహసిల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ రామారావ్, సీనియర్ అసిస్టెంట్ యాసిన్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సీడీసీ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు సీడీసీ కార్యాలయంలో భారీ కేక్ ను ఏర్పాటు చేసి.. హర్షధ్వానాల మధ్య కేట్ కట్ చేయించి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్యరావు ఉమాకాంత్ పాటిల్‌కు కేక్ తినిపించి.. పూలమాల శాలువాలు సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటారెడ్డి, పాండురంగారెడ్డి, మహంకాళి శుభా, రమాదేవి, షీలా రమేష్ ,మంజుల వెంకట్, బాబి తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్తు భారత్ దే..

నవతెలంగాణ-పటాన్‌చెరు

మనదేశం క్రమాభివృద్ధి సాధిస్తూ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించనుందని గీతం హై దరాబాద్ అద నపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ఉద్ఘాటించారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గీతం ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఎన్‌ఎస్సీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పాటు భద్రతా సిబ్బంది కవాతు తరువాత ఆయన గీతం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 1990 ఆర్థిక సంస్కరణల అనంతరం మనదేశం ఓ మలుపు తీసుకుందని, ఆత్మవిశ్వాసంతో, స్వతంత్రంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రస్తుతం ప్రపం చంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం మూడో స్థానానికి త్వరలోనే చేరబోతున్నట్టు సభికుల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటిం చారు. వచ్చే 25 నుంచి 30 ఏళ్లలో మనం స్వయంగా రూపకల్పన చేసిన వస్తువులను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని, అందులో విద్యా సంస్థల పాత్ర ఉందని, జ్ఞానాన్ని, మేధో సంపత్తిని వృద్ధిచేయడంలో అవి కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ప్రపంచం మెచ్చే మేటి వస్తువులను ఉత్పత్తి చేయడం ద్వారా అది సాధించగలమన్నారు. ఒక దేశంగా భారత్ ఇతర ప్రపంచానికి అందించగల సాంకేతిక/యాజమాన్య పరిజ్ఞానాలలో అగ్రగామిగా నిలుస్తు ందన్న ఆశాభావాన్ని ప్రొఫెసర్ డీఎస్ రావు వెలిబుచ్చారు. కళాకృతి బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



కార్మిక సోదరుల మధ్య చుక్క రాములు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్కా రాములు జన్మదిన వేడుకలను మంగళవారం కార్మిక సోదరులు ఘనంగా జరిపారు. మండలంలోని కర్దనూర్ సిద్ధార్థ నగర్ కాలనీలో 77 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కాలనీవాసులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాండ్విక్ కార్మిక సోదరులు సీఆర్‌తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాగా కార్మిక సోదరులు, వారి కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని సీఆర్ అన్నారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాండు రంగారెడ్డి, సిద్ధార్థనగర్ కాలనీ అధ్యక్షులు మనోహర్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, బాల్‌రెడ్డి, బలరామరాజు, రాజకుమార్, నరేందర్ రెడ్డి, వేణుమాధవ్ రెడ్డి, రాజ్‌కుమార్, బాల్‌రెడ్డి, నరేందర్ రెడ్డి బలరామరాజు, కమిటీ సభ్యులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.



ఎస్వీ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి

స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ఎస్వి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం నిర్వహించారు. జీఆర్‌కె గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటివేటర్ లైఫ్ కోచ్ ఎంవిఎస్. కశ్యప్, కాలేజ్ చైర్మన్ డా.అరుణ కుమార్ రాజా, సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి.. కాలేజ్ పూర్వ విద్యార్థిని కుమారి గాయత్రి నృత్య ప్రదర్శనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోటివేటర్ ఎంవిఎస్ కశ్యప్ మాట్లాడుతూ.. విద్యార్థుల అపజయానికి భయమే ప్రధాన కారణమని.. ఆ భయాన్ని వీడితే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చునన్నారు. భౌతిక స్వాతంత్ర్యం కంటే మానసిక స్వాతంత్ర్యమే మనిషిని మహోన్నత శిఖరానికి చేరుస్తుందన్నారు. విద్యార్థులు తమ మనసును అదుపులో ఉంచుకోగలిగితే అధ్యాపకులు చెప్పేది వినగలరన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ పి.రామకృష్ణారెడ్డి తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను స్మరిస్తూ.. ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగితే ప్రతి విద్యార్థి విజయ తీరాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ యాజ మాన్యం, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు.

తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు పురస్కారం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మల్లికార్జునపల్లి ప్రాథమిక పాఠశాలలో ద్వితీయ శ్రేణి ఉపాధ్యా యుడుగా పనిచేస్తున్న చంద్రమౌళి.. ప్రాథమిక పాఠశాలకు చెందిన శరణ్య, గౌరీ సహస్ర, మల్లికార్జున పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సరితతో పాటు తన స్వగ్రామమైన ఆరూర్‌లో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన కీర్తన, అంజలిలను స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా సన్మానించి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తన తండ్రి జ్ఞాపకార్థం సన్మానించి.. పురస్కారం అందజేసినట్టు చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునపల్లి సర్పంచ్ విమలమ్మ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంజిరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గ్రామ గ్రామాన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. చిన్నారులు త్రివర్ణం పతాకంలోని రంగుల్లో దుస్తులు ధరించి.. జాతీయ పతాకాన్ని చేతబూని 'భారత్ మాతా కి జై' అంటూ చేసిన నినాదాలతో జాతీయ భావం హోరెత్తింది. సంగారెడ్డిలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన పతాకావిష్కరణలో రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ పాల్గొన్నారు. అలాగే పలు చోట్ల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని జెండావిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.



సంగారెడ్డి



సంగారెడ్డి



జోగిపేట



సంగారెడ్డి



పటాన్‌చెరు



జహీరాబాద్



రామచంద్రాపురం



రామచంద్రాపురం



అమీన్‌పూర్



సంగారెడ్డి



న్యాల్‌కల్



మునిపల్లి



ఝరాసంగం



జహీరాబాద్



వట్‌పల్లి



పుల్కల్



అమీన్‌పూర్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎందరో మహనీయుల త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించిందని.. అందుకే మనం నేడు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉన్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టరేట్ సముదాయ ఆవరణలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీస్ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను మరువొద్దన్నారు. జాతీయో ద్యమ స్ఫూర్తితో తెలంగాణను సాధించుకున్నామన్నారు. అందరూ మహనీయుల స్ఫూర్తిని నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రమణ కుమార్ జాతీయ జండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సిబ్బందికి, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయులు వారి ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి, బ్రిటిష్ వారితో పోరాడి, స్వాతంత్ర్యాన్ని తెచ్చారని.. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అశోక్, డీఎస్పీలు రమేష్, బాలాజీ వర్టికల్, యన్.జనార్ధన్ ఎఆర్. డీఎస్పీ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్స్ శివలింగం, విజయ్ కృష్ణ, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, రామరావ్, అన్మిరెడ్డి, ఎస్‌బీ, డీసీఆర్‌బీ ఎస్సైలు, డీపీఓ సూపరింటెండెంట్‌లు అశోక్, వెంకటేశం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ ఆయన క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి.. జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలసంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి, సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చి రెడ్డి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మందుల వరలక్ష్మి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా ఆయుధాగారంలో ఏఆర్ డీఎస్పీ జనార్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాజశేఖర్‌రెడ్డి, రామరావ్, అన్మిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా అడిషనల్ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ సుదర్శన్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు అర్జున్ లావణ్య అనిత తేజస్విని హనుమంతరావు, సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం బ్రహ్మకుమారిష్ ఆధ్యాత్మిక కేంద్రంలో జరిగిన జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిష్ ఆధ్యాత్మిక కేంద్రం సెంటర్ ఇంచార్జి బహిన్‌జీ, నియోజికవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని ఆస్తబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రిటైర్డ్ ప్రిన్సిపల్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు విజయరావు హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు శ్రీనివాస్, అశోక్ కుమార్, బాలరాజ్, గోపాల్, అరుణ్‌కుమార్, దుర్గ ప్రసాద్, అక్షయ్ సాయికిరణ్, రాజశేఖర్, కృష్ణ ప్రసాద్, భాను ప్రసాద్, ప్రణీత్, సృజన్, రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి, త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ విజ యకుమార్‌రెడ్డి, జయ బాలరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పబ్బ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీనగర్‌లో తెలంగాణ అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సూర్యకాంత్, మురారి, సురేష్, రమేష్ చవాన్, మనోజ్, బాలరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : మండలంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య సముదా యాల ఎదుట జాతీయ జెండా రెపరెపలాడింది. పట్టణంలో వివిధ సముదాయాల్లో జరిగిన జెండా పండుగ లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం మైత్రి స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌ను తిలకించారు. స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలను, గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్‌ను స్మరించు కుంటూ, తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా నిర్వహి ంచిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ అలరించాయి. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన ఆరిజిన్ హై స్కూల్‌కి ప్రథమ బహుమతిగా రూ.20,000, విద్యానికేతన్ హై స్కూల్‌కు ద్వితీయ బహుమతిగా రూ.15,000, శ్రీ చైతన్య హైస్కూల్‌కు రూ.10,000 నగదు బహుమతి, మెమొంటోను అందజేశారు. అలాగే ఉత్తమ మార్చ్ ఫాస్ట్ నిర్వహించిన మంజీర హై స్కూల్‌కి ప్రథమ బహుమతిగా రూ.20,000, శ్రీ చైతన్య హై స్కూల్‌కు రూ.15,000, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు రూ.10,000 అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు ఏఎంసీ చైర్మెన్ విజయ్ కుమార్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకటరెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శరెడ్డి, పుష్ప నగేష్, మెట్టు కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మెన్ కుమార్‌గౌడ్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మాజీ జెడ్పీటీసి జైపాల్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఎంఈఓ రాథోడ్, తాసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో బన్సీలాల్, సిఐలు లాలు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్లో మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం ఆవరణలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శరెడ్డి, పుష్ప నగేష్ ,మాజీ కార్పొరేటర్ అంజయ్య డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ విశ్వేశ్వర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ హల్ ప్రాంగణంలో అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

మహారత్న కంపెనీల్లో ఒకటైన రామచంద్రాపురంలోని భెల్ పరిశ్రమలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరదరాజన్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం టౌన్షిప్‌లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కవాతును నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమాలు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది చేసిన సాహసోపేత విన్యాసాలు అక్కడికి వచ్చిన వారందరికీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జియంలు, అధికారులు, కార్మికులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు తిలక్ వర్మ భారత జాతీయ జట్టులో స్థానం సంపాదించుకున్నందుకు గాను ఆయన తండ్రి భెల్ ఉద్యోగి అయిన నంబూరి నాగరాజు దంపతులను భెల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

జహీరాబాద్ : స్వాతంత్ర్య ఫలాలు అందరికీ చేరినప్పుడే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణ ంలోని క్యాంపు కార్యాలయంలో మువ్వల జెండాను ఎగరవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77ఏండ్లు అవుతున్నప్పటికీ నేటికీ భారతదేశంలో అట్టడుగు వర్గాలపై దాడులు జరగడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు మహంకాళి సుభాష్ గుప్తా, ముత్యాల చందు, పెంటా రెడ్డి, వెంకటేశం గుప్తా, సయ్యద్ మహయోద్దీన్, షేక్ ఫరీద్, ఉమాకాంత్ పాటిల్, గుండప్ప యాదవ్ శిలా రమేష్ ,మాణిక్యమ్మ మంజుల వెంకట్, రాములు నేత, మోతి రామ్, మహమ్మద్, యూనివర్స్, జహంగీర్, యూనోస్ అబ్దుల్లా, బాబి, పాండురంగారెడ్డి, వైద్యనాథ్, సంగమేశ్వర్, జాయింట్ కలెక్టర్ రాధాబాయి, ఆర్డీవో వెంకటారెడ్డి ఎంపీడీవో సుమతి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి తహసీల్దార్ రవీందర్, జనార్ధన్ బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటారెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో సుమతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్, సీడీసీ కార్యాలయంలో చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఆర్డిఓ వెంకరెడ్డి, డీటీఓ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ రఘు, సీఐ, ఎస్ఐ కార్యాలయాల్లో ఎస్ఐ శ్రీకాంత్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అస్లం పారుకి, మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ రేచల్, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డిప్యూటీ మహమ్మద్ సబీర్, పంచాయతీరాజ్ ఆర్అండ్‌బి కార్యాలయాల్లో దీప్తి, నర్సింలు, దేవానంద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షులు కళ్లెం నరసింహులు, సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామచంద్ర, సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సైజ్ జిల్లాలోద్దీన్ పతాకావిష్కరణ చేశారు.

జోగిపేట : జోగిపేటలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల కేంద్రంలోని ఎంపీడీవో తహసీల్దార్, పోలీస్ స్టేషన్, విద్యుత్, ఎంఈఓ, హాస్పిటల్, ఐకెపి, రైతు వేదిక తదితర కార్యాల యాలతో పాటు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలు, వెటర్నరీ కార్యాలయాలు, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మువ్వన్నెల జెండా ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పుల్కల్ : పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ రాజయ్య, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ చైతన్య విజయ భాస్కర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై విజయకుమార్, పీఏసీఎస్ ఎదుట చైర్మన్ అనంతరావు కులకర్ణి, పాఠశాలల ఎదుట ఆయా ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల ఎదుట సర్పంచులు, కార్యదర్శులు, యువజన సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీ సోదరులు మేము సైతం అంటూ మసీదు ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు.

పుల్కల్ మండల పరిధిలోని గొంగులూరు గ్రామంలో ఉన్న రైతు వేదిక ఆవరణలో మువెన్నల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఏఈఓ వంశీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులను ప్రతీ ఒక్కరూ స్మరించుకో వాలన్నారు. ప్యారా లీగల్ వాలంటీర్ టి.హనుమయ్య, గ్రామ యువజన సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన అమీన్‌పూర్ మున్సిపాలిటీని అతి తక్కువ సమయంలో అభివృద్ధికి ప్రతీకగా నిలిపామన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని వివిధ కార్యాలయాలు, కాలనీల్లో ఏర్పాటుచేసిన స్వాతంత్ర వేడుకల్లో చైర్మెన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, వైస్ చైర్మెన్ నరసింహగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ, ఎన్ఆర్ఐ, శ్రీనివాస్ నగర్, బీరంగూడ శివాలయం ఎక్స్‌రోడ్డు రోడ్ కమాన్, ఇందిరమ్మ కాలనీల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రటరీ మహేష్, కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి, బిక్షపతి, మల్లేష్, అప్పారావు, సిద్దు, లక్ష్మీకాంత్ రావు, రాంచంద్రారెడ్డి, మల్లారావు, క్రిష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో, హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో, హద్నూర్, న్యాల్‌కల్, సొసైటీ కేంద్రాల్లో, మండల విద్యా కార్యాలయాలతో పాటు ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆటాపాటలతో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమాల్లో జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, ఎస్సై రాము నాయుడు ఎంపీపీ అంజమ్మ, ఎంపీపీ ఉపాధ్యక్షుడు గౌసోదిన్, మండల నాయకులు సర్పంచులు నిర్మలా జగనాథ్‌రెడ్డి, జగదాంబ, పీటర్, శ్యామల సంజీవ్, ముంగి నరసింహారెడ్డి, అబ్దుల్ రెహమాన్ , ప్రవీణ్, బసవరాజు, ఖలీల్‌పూర్ లో హెచ్ఎం పాండ య్య, సుధాకర్‌రెడ్డి ఉపాధ్యాయులు ఉన్నారు.


మునిపల్లి : మండలంలోని కంకోల్ శ్రీ వీరభద్ర విద్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకుని వందేమాతరం అంటూ స్వాతంత్ర సమరయోధుల పేర్లను స్మరిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు డప్పు చప్పులతో వీధుల వెంట ర్యాలీ నిర్వహిస్తూ స్వాతంత్ర సమరయోధులను కొనియాడుతూ నినాదాలు చేశారు. ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ పత్రి కృష్ణవేణి నరసింహులు, ఐజేపి కార్యాలయం వద్ద ఏపీఎం చంద్రశేఖర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సురేఖ బుద్ధిరెడ్డి, రైతు వేదిక కార్యాలయం వద్ద రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలయ్య, వరం కార్యాలయం వద్ద వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రమేష్ జోషిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరసింహులు, మధు, బసవరాజ్, మహమ్మద్ ఘని, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జూనియర్ కాలేజీలో..

నవతెలంగాణ-సంగారెడ్డి

పట్టణంలోని రాయల్ జూనియర్ కాలేజ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగానే నేడు స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. స్వాతంత్ర్య అమరవీరుల స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



సెయింట్ ఆన్స్ హైస్కూల్లో సంబురాలు..

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్నంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ బాలాజీ, పాఠశాల కరస్పాండెంట్ కే.ఆంథోనీరెడ్డి హాజరై మహాత్మా గాంధీ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. దేశ పురోగతిలో విద్యార్థుల పాత్ర ఎంతో ఉందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ.. ఎందరో త్యాగ ధనుల మూలంగా లభించిన స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ దేశం ముందంజలో నిలవడానికి యువత పాత్ర అమోఘమైనదన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు సరైన దారిలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు పలువురిని అలరించాయి. మానసిక ఉల్లాసానికి అవసరమైన పిరమిడ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



నవతెలంగాణ ప్రాంతీయ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని ఉమ్మడి మెదక్ జిల్లా నవతెలంగాణ ప్రాంతీయ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రీజినల్ మేనేజర్ రేవంత్‌కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతుసంఘం రాష్ట్ర నాయకులు జయరాజ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం హాజరై మాట్లాడుతూ.. ఎందరో త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అయితే నేడు దేశ సమైక్యత, సమగ్రతకు ప్రమాదం చేకూర్చే విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారని.. వాటిని తిప్పి కొట్టడానికి కలిసికట్టుగా జాతీయ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ మెదక్ ప్రాంతీయ ప్రతినిధి నేతల కృష్ణయ్య, సంగారెడ్డి ఏడివిటి ఇంచార్జ్ బి.శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, నవతెలంగాణ సిబ్బంది మానస, అనిల్, ప్రవీణ్, రిపోర్టర్లు బాలరాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమ ఆశయాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



నవతెలంగాణ-మెదక్‌టౌన్

77 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రం హమాలీకాలనీలోని భగత్‌సింగ్ నగర్‌లో గుడుసెల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంగం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర ఉద్యమ ఆశయాలను నిర్వీర్యం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని కీలకమైన ప్రత్యేక చట్టా లను ఐపీసీ లాంటి చట్టాలను మారుస్తున్నారన్నారు. రాజ్యా ంగాన్ని కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలోనాగమణి, కమల, సౌకద, సత్యం, నహీమ్, రామవ్వ తదితరులు పాల్గొన్నారు.




సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నర్సాపూర్

ఈనెల 19న మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం నర్సాపూర్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజ కవర్గంలోని ప్రతీ మండలం నుంచి భారీగా తరలిరావాలన్నారు. ఈ సభలో నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సీఎం కేసీఆర్‌కు నివేదిక అందిస్తామన్నారు. అదేవిధంగా బుధవారం 11 గంటలకు నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి ఎంపీపీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు ముఖ్య కార్యకర్తలు హాజరుకావాలని కోరారు..ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీధర్ గుప్తా, అశోక్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్లు రాజు యాదవ్, వెంకట్రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, రమణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పంబల్ల బిక్షపతి, నాయకులు నగేష్ కృపాచారి, హబీబ్ ఖాన్, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాపై జాతీయ జెండాను ఎగరవేయకపోవడం విడ్డూరం



నవతెలంగాణ-మెదక్

మెతుకుసీమగా విరజిల్లిన మెదక్ రాచవీడు ఖిల్లాపై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించకపోవడం మెదక్ ఖిల్లాను అవమానించినట్టే అని మెదక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆరోపించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరిం చుకోని మెదక్ అభివృద్ధి కమిటీ, సైనికులు ఎగురవేసిన త్రివర్ణపథకాని సెల్యూట్ చేశారు. అనంతరం ఖిల్లాపై ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జాతీయ పతాకాన్ని అధికారికంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెదక్ ఖిల్లాపై ఎగుం వేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, శ్రీకాంతప్ప, పల్లె రాంచందర్ గౌడ్, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, రాజలింగం, అవారి శేఖర్, శంకర్, గోవింద్ నాయక్, శ్యామ్ సుందర్, శ్రీనివాస్, హఫీజ్, చందు గౌడ్, శ్యామ్ రెడ్డి, యాదగిరి, నాగులు, మహేందర్ రెడ్డి, విక్రమ్ అహ్మద, అమీర్, నాయిమ్, భూపతి, సంజయ్, దేవి ప్రసాద్, ఇస్మాయిల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


పెద్ద తాండా సర్పంచ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-నార్సింగి



అభివృధి పనులను చేస్తున్నందుకు పెద్దతాండా సర్పంచ్ చత్రియా నాయక్‌ను చిన్న తాండా వాసులు ఘనంగా సన్మానించారు. మండలంలోని చిన్న తాండా, పెద్ద తాండా, జేమ్లా తాండాల్లో సర్పంచ్ చత్రియా నాయక్ పలు అభివృధి కార్యక్రమాలు చేస్తూ ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. మిషన్ భగీరథ నీళ్ళు, తాండాల్లో సీసీరోడ్ల నిర్మాణం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, పాఠశాల మురుగు దొడ్ల నిర్మాణం, నూతన పంచాయతీ భవన నిర్మాణం, మొదలైన అభివృధి పనులు చేశారు. ప్రస్తుతం నూతనంగా మూడు కోట్ల రెండు లక్షలతో తాండాల నుంచి జిల్లా పరిషత్ రోడ్ల మీదుగా జాతీయ రహదారి 44కు కలుపుతూ బీటీరోడ్డు మంజూరు చేయించుకోవడంతో తాండా వాసులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ చత్రియా నాయక్ ను చిన్నతాండాలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాండా వాసులు మాట్లాడుతూ.. ఎన్నడూ జరగని విధంగా, చుట్టు పక్కల మండలాల్లో లేని అభివృద్ధి తమ తాండాల్లో జరుగుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ తాండాల అభివృధి పనులకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెంట్యా నాయక్, జయరామ్ నాయక్, బద్యా నాయక్, మాలోత్ వస్రామ్, బాబు, వార్డు సభ్యులు మాలోత్ చందర్, బానోత్ బాషా, పంచాయితీ సెక్రటరీ బాలు, చిన్న తాండా ప్రజలు పాల్గొన్నారు.

రైతుబాంధవుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-నార్సింగి

సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని, రైతు పక్షపాతి అని పెద్దతాండా బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాషా నాయక్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తాండాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. 2018 ఎన్నికల లో రైతులకు రుణ మాఫీ పై ఇచ్చిన మాటను నిలబెట్టుకుని.. తాను మాటల మనిషి కాదని, చేతల మనిషి అని మరోసారి నిరూపించుకున్నారన్నారు. తాజాగా 2018 డిసెంబర్ 11కు ముందు తీసుకున్న రైతుల లక్షలోపు రుణాలను మాఫీ చేసి, 9లక్షల రెండు వేల పై చిలుకు రైతులకు గాను 5800 కోట్లను విడుదల చేసి రుణ విముక్తి కలిగిస్తున్న రైతుబాంధవుడు అని కొనియాడారు. చెరువులు ఎండిపోయి వ్యవసాయ బోర్లలో నీరు రాక, కరెంట్ సరఫరా సరిగ్గా కాక, పంటలు ఎండి పోయి నష్ట పోయి ఉమ్మడి రాష్ట్రం లో రోజూ రైతుల ఆత్మహత్యలు జరిగేవని గుర్తు చేశారు. మిషన్ కాకతీయ తో చెరువుల మరమ్మత్తులు చేసి, మిషన్ భగీరథ ద్వారా నీరు తెచ్చి, 24 గంటలు నిరంతర, నాణ్యమైన ఉచిత కరెంటును ఇచ్చి రైతులను రాజులను చేసిన ఘనత కేసీఆర్ దేనని పొగిడారు. ఇప్పటివరకు 16లక్షల పై చిలుకు రైతులకు రుణ మాఫీ చేశారని తెలిపారు. రాష్ట్రం లో ముచ్చటగా మూడోసారి బీ.ఆర్.ఎస్ ప్రభుత్వమే గెలుస్తుందని, రైతులు ప్రజలు కెసిఆర్ సంక్షేమ పథకాలను కొనసాగాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల లో ఖచ్చితంగా కెసిఆర్ పార్టీ నే గెలిపించాలని కోరారు.

జాతీయ రహదారి 44 పై రోడ్డు ప్రమాదం

నుజ్జు నుజ్జు అయిన కారు.. దంపతులకు గాయాలు

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై రోడ్డు ప్రమాదాల పరంపర కొనసాగుతోంది. ఒక దుర్ఘటన మరువక ముందే మరో ఘటన నెలకు ఒకటి రెండు చొప్పున చోటు చేసుకుంటున్నాయి. గత నెల 22 న బీఆర్ఎస్ నాయకుడు తౌర్యా నాయక్ కుమారుడు రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయిన విషయం మరువక ముందే.. సోమవారం మరో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమా దంలో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. కానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని జప్తి శివనూర్ గ్రామం వద్ద జాతీయ రహదారి పై బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. అయితే హరియానా రాష్ట్రం నుంచి హొసూరుకు హెచ్ఆర్38 ఏఎఫ్7804 అనే నెంబర్ గల కంటైనర్ లారీలో లోడు తీసు కుని వెళ్తుండగా.. బ్రిడ్జి నిర్మాణ పని చేస్తున్న నలుగురు కూలీలు అకస్మాత్తుగా రోడ్డు పైకి వచ్చారు. అది గమనించిన లారీ డ్రైవర్ అశోక్ శర్మ వెంటనే బ్రేక్ వేసి ఆపాడు. అకస్మాత్తుగా ఆగడంతో.. వెనకాలే వస్తున్న కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు ఒక్కసారిగా లారీని ఢీకొట్టింది. ఢిల్లీ నుంచి చెన్నై వెళ్తున్న కేఏ25ఏఏ4291 అనే మరో కంటైనర్ కారును ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. కారులో ఉన్న అమర్నాథ్ తలకు గాయమై కుట్టు పడగా.. ఆయన భార్య స్రవంతి స్వల్ప గాయాలతో బయటపడింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా నార్సింగి ఏఎస్ఐ టీ.మానిక్ ప్రభు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-మెదక్

అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, మత్యశాఖ, డెయిరీ అభివృద్ధి మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తో కలిసి జాతీయ పతాకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం జిల్లాలో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి ప్రసంగ పాఠం చదివి వివరించారు. అనంతరం మాట్లాడుతూ.. స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఔన్నత్యాన్ని దేశపౌరులందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను మంత్రి సన్మానించారు. సిద్దార్థ్ మోడల్ హై స్కూల్, టిఎస్ ఆర్ డబ్లుఆర్ఎస్ స్కూల్, గీత హై స్కూల్ విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక తిలకించి, విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ఫిక్స్ డిపాజిట్ రూపంలో బాండ్స్ ను అందజేశారు. అలాగే మత్యకారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. గ్రౌండ్ లో వివిధ శాఖలు ఏర్పాటుచేసిన అభివృద్ధి పథకాల స్టాల్స్ లను తిలకించారు. పశుసంవర్ధక శాఖ, ఆధ్వర్యంలో 6 యూనిట్స్ లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్

మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిల ర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు ఉమర్, ఏఎంసీ డైరెక్టర్లు నర్సింలు, నాయకులు అశోక్, లింగారెడ్డి, కొర్వి రాములు, అరవింద్ గౌడ్, రమేష్ గౌడ్, సలాం, సాదిక్, గౌస్, పాపయ్య, శివరామకృష్ణ, శ్రీకాంత్, లింగోజి, నరేష్, కిరణ్, నవీన్, ప్రశాంత్, అమీర్,వేణు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద జాతీయ జెండాను ఎగురా వేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బీ.కల్పన, బార్ అససియేషన్ అధ్యక్షులు జెన్నరెడ్డి, ఏజీపి శ్రీనివాస్, నాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ డిపో ఆవరణలో డిపో మేనేజర్ సుధా, రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగస్తులకు, కండక్టర్లకు, డ్రైవర్లకు, మెకానిక్‌లకు ప్రశంస పత్రాలు, శాలువాతో సన్మానించారు. ప్రభుత్వోద్యోగుల గుర్తించినందుకు ముఖ్య మంత్రికి, చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు, ఎండి సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మెన్ తోడుపునూరి చంద్రపాల్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, కమిషనర్ జానకి రామ్ సాగర్, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం నర్సాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఎగురవేశారు. మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జడ్జి అనిత, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ , ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆర్డిఓ శ్రీనివాసులు, తహసిల్దార్ కార్యాలయం తాసిల్దార్ కమలాద్రి, ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఎక్సైజ్ సీఐ పద్మ, పోలీస్ స్టేషన్లో సీఐ షేక్ లాల్ మదర్ ,మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్. ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ ఆర్ వో అంబర్ సింగ్, జాతీయ జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా మండలంలోని ఆయా పంచాయతీల వద్ద గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర గౌడ్, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, ఫైడి శ్రీధర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మెన్ రాజు యాదవ్ ,రమణ గౌడ్ ఆత్మ కమిటీ చైర్మెన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చంద్రశేఖర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బిక్షపతి, నాయకులు నాగేష్, ఆంజనేయులు గౌడ్, జగదీష్,మల్లేష్ యాదవ్, ఇబ్రహీం, కృపాచారి, హబీబ్‌ఖాన్, నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

చేగుంట : విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లితండ్రికి, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న ఉన్నత పాఠశాలలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందర్నీ ఆకట్టుకునేలా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాఠశాల అదనపు గదుల కోసం తన మండల పరిషత్ నిధుల నుంచి ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ ను అందజేస్తానని, అలాగే జడ్పిటిసి రూ.5 లక్షలు అదనపు గది కోసం ప్రొసీడింగ్స్ ఇస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి భోజనం, బట్టలు, పుస్తకాలు, ఇస్తుందని, పాఠశాలలో అటెండర్ లేకపోవడంతో డిఈఓకి లెటర్ పెట్టానని, మూడు నాలుగు నెల లో పాఠశాల అదనపు గదులను పూర్తిచేసి అందజేస్తామని తెలిపారు. జిల్లా వాలీబాల్ అధ్యక్షుడు అయిత పరంజ్యోతి, పాఠశాలకు బహుమతి దాతగా నిలిచారు. పాఠశాలలో 116 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారని, పదో తరగతి పరీక్షల్లో 9.5 జీ పి సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తానని పరంజ్యోతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, మైనార్టీ మండల అధ్యక్షులు మొహమ్మద్ అలీ, మండల కో ఆప్షన్ సభ్యులు ఆలీ, ఏ ఎం సి చైర్మన్ నాగంరాజు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, వెంకటేశం, పిడి శారద, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద శ్రీనివాస్, వ్యవసాయ కార్యాలయం వద్ద హరిప్రసాద్, బిసి హాస్టల్ వద్ద వార్డెన్ నవీన్, ఎంఈఓ కార్యాలయం వద్ద జడ్పిటిసి శ్రీనివాస్, ఐకెపి కార్యాలయం వద్ద శ్వేత, రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి శోభ, మోడల్ పాఠశాలలో భూపాల్ రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంచికట్ల శ్రీనివాస్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్, దీప్తి విద్యాలయం వద్ద కృపావరం, బ్రిలియంట్ స్కూల్ కృష్ణ, విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద నర్సింలు, మార్కెట్ యార్డ్ కార్యాలయం , ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్, తెలంగాణ ఎస్టి వెనుకబడిన తరగతుల పాఠశాల, ఎస్సీ హాస్టల్లో వార్డెన్ రమేష్, అలాగే వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద జండా కార్యక్రమం నిర్వహించారు.

టేక్మాల్ : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో మల్లేశం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చింత స్వప్న, పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శాలిని, కార్యాలయంలో చైర్మెన్ యశ్వంత్ రెడ్డి, గాంధీభవన్లో రిటైర్డ్ డిఇఓ సుధాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో హెచ్ఎం వసంత, తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణంలో డాక్టర్ కరుణాకర్ రెడ్డి, టేక్మాల్ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సుప్రజా భాస్కర్, యువజన సంఘాల వద్ద, జెండాలను ఎగురవేశారు.

నిజాంపేట : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వప్న, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి సతీష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సిద్దిరాములు, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అనూష, సొసైటీ కార్యాలయం వద్ద చైర్మెన్ బాపురెడ్డి, మండల సమాఖ్య కార్యాలయం వద్ద మహిళా సభ్యురాలు జ్యోతి, పశు వైద్య కేంద్రం వద్ద వెటర్నరీ డాక్టర్ సుధాకర్, జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా కాంగ్రెస్, బీజేపీ కార్యాలయాల వద్ద ఆయా పార్టీల మండలాధ్యక్షులు, ముస్లిం సోదరులు మదర్సలో తివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో ఆర్ఐ గంగాధర్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ సుమతి, శ్వేత, శ్రీకాంత్ గౌడ్, ఏపీఎం వెంకటస్వామి, ఉపసర్పంచ్ బాబు, ఎంపీటీసీ లహరి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ పప్పుల కిష్టారెడ్డి ,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు చలిమిటి నాగరాజు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు, నూర్ భాషా అధ్యక్షుడు అబ్దుల్ పాషా ఆశా వర్కర్లు బండారి అనిత, బాలమణి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట : స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్ చారి, సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, ఎంపీటీసీ కుబేరుడు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

పాపాన్నపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, గ్రామాల్లోని పాఠశాలల వద్ద ప్రధానో పాధ్యాయులు, పంచాయతీల వద్ద సర్పంచులు ప్రభుత్వ కార్యాలయం వద్ద అధికారులు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జగదీశ్వర్ చారి, పార్టీ ఆఫీస్‌ల వద్ద పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

నార్సింగి : మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలో, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఎర్రం అశోక్ గుప్తా నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయం, పట్టణ కేంద్రం లోని గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం, మధ్య రంగం చౌరస్తాలలో జాతీయ జెండా ఎగురవేశారు. ఎస్బిఐ బ్యాంక్ వద్ద బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ కరీం, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సబిత, స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ టీ మాణిక్ ప్రభు, నార్సింగి ఉన్నత పాఠశాల హెచ్ఎం లవీన జ్యోతి జాతీయ జెండాలను ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులతో ర్యాలీలను నిర్వహించారు. మండలంలోని ఇండ్ల పై ప్రజలు జాతీయ జెండాలను ఎగుర వేసి తమ దేశ భక్తిని చాటుకున్నారు.

పెద్దశంకరంపేట : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. పెద్దశంకరంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ గ్రేస్ బాయ్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జంగం శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, పోలీస్ స్టేషన్లో ఎస్సై బాలరాజ్ , బీజేపీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షుడు కోణం విఠల్, ఆర్‌విఎస్ సంస్థ వద్ద అధ్యక్షుడు గంగారెడ్డి తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మురళి పంతులు, ఆర్ఎస్ సంతోష్ కుమార్, వేణుగోపాల్ గౌడ్, సుభాష్ గౌడ్, రాఘవులు పున్నయ్య, దాదిగారి గంగాధర్, కందుకూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : ఉమ్మడి మాసాయిపేట, వెల్దుర్తి మండలాల్లోని వివిధ గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగవర్ధన్, పోలీస్ స్టేషన్‌లో మధుసూదన్ గౌడ్, ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ శిరీష, పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మెన్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు ర్యాలీగా బయలు దేరి అబ్బా అంబేద్కర్ చౌరస్తా వద్ద, హనుమాన్ చౌరస్తా వద్ద వినూత్న రీతిలో దేశభక్తి గీతా లాపనతో సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. పిరమిడ్ ఆకారంలో ఉండి జాతీయ జెండాను పట్టుకొని జాతి ఉద్దేశించి గీతాలాపన చేయడం అందరినీ అలరించింది. అనంతరం గతంలో పదో తరగతిలో 10/10 జిపి సాధించిన విద్యార్థులకు సంఘ సేవకుడు చక్రం శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో మెమొంటోలను బహూకరించి పారితోషకం అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు

తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో జయచంద్రారెడ్డి, డీఎస్పి కార్యాలయం వద్ద డీఎస్పి యాదగిరిరెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సొసైటీ కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, తహశీల్దార్ కార్యాల యం వద్ద తహశీల్దార్ జ్ఞానజ్యోతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్, పీఆర్ డీఈ కార్యలయం వద్ద డీఈ నర్సింలు, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, సీహెచ్‌సి ఆసుపత్రి వద్ద సూప ఒడెంట్ అమర్‌సింగ్, విశ్రాంత ఉద్యోగ సంఘం భవనం వద్ద అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి విద్యాసాగర్ల ఆధ్వర్యంలో, మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, కుల సంఘాలు, యూనియన్ కార్యాలయల వద్ద నాయకులు, మజీద్ కమిటీ వద్ద ముస్లీ మైనారిటీ సోవఃదరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మనోహరాబాద్ మండలంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, తహశీలద్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనివాస్‌రావ్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో స్రవంతి, పోలీస్టేషన్‌లో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, కోనాయిపల్లి పీటి గ్రామంలో సర్పంచ్ ప్రభావతితో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల వద్ద సర్పంచ్‌లు, కుల సంఘాల వద్ద అధ్యక్ష కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోనాయిపల్లి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని గీతా స్కూల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పి. రామాంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ పాటపై చిన్నారి విద్యార్థులు చేసిన నృత్యం ఎంతగానో ఆకర్షించాయి. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించకుని తూప్రాన్ డివిజన్ పరిధిలోని టూవీలర్ మోటార్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో బారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్త దానం చేసి ఇతరులకు ప్రాణదాతలు కావాలని యూనియన్ అధ్యక్షులు శుభాసప్రెడ్డి సూచించారు. రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ ప్రారంభించగా అధిక సంఖ్యలో యువకులు రక్తదానం చేశారు.


















కీర్తిశేషులు లక్ష్మారెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-నర్సాపూర్

బడుగు బలహీన వర్గాల ప్రజలకు కీర్తిశేషులు లక్ష్మారెడ్డి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు అన్నారు. కీర్తిశేషుల ు వాకిట లక్ష్మారెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ లో ఉన్న స్వర్గీయ వాకిట లక్ష్మారెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం కంజర్ల శంకర్ యాదవ్ కళ్యాణ మండపంలో వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా చైర్‌పర్సన్ సునీతరెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు పాల్గొని రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మారెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. పేదలకు బడుగు బలహీన వర్గా లకు ఆయన చేసిన సేవలు మరవలేనివని గుర్తు చేశారు. అదేవిధంగా లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర గౌడ్, మన్సూర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్ ,ఫైడి శ్రీధర్ గుప్తా, ఏసీస్ చైర్మన్లు రాజు యాదవ్, వెంకట్రామిరెడ్డి, నాయకులు బిక్షపతి, నాగేష్, సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, నాగరాజుగౌడ్ జగదీష్ పాల్గొన్నారు.








సిద్దిపేట 4
నవతెలంగాణ
బుధవారం 16 ఆగస్టు 2023










సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచి

- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు భారతదేశానికే దిక్సూచిగా మారాయనీ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను మంత్రి హరీశ్ రావు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న మన భారతదేశానికి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వాతంత్ర్య దినోత్స వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత సింగ్, సర్దార్ వల్లబాయ్ పటేల్ వంటి చిరస్మరణీయులతోపాటుగా, దేశానికి రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో పటిష్టంగా శాంతిభద్రతల పరిరక్షణకు సిపి కార్యాలయం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్వతంత్ర సమరయోధులను సన్మానించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, ఎమ్మెల్యే సతీష్, ఎమ్మెల్సీ రగోతం రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక: దుబ్బాక పట్టణ కేంద్రంలోని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జ్ పి.చందన జాతీయ జెండా ఆవిష్కరించారు.దుబ్బాక తహశీల్దార్ జయంత్, కోర్టు సిబ్బంది,సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: మద్దూరు,దూల్మిట్ట మండలం లోని అన్ని గ్రామాలలో 77 వ స్వాతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి,మద్దూరు దూల్మిట్ట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్లు అనంతరెడ్డి, గోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రజిత, విద్యుత్ కార్యాలయంలో ఏఈలు సుధీర్ బాబు, శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ జిల్లా జగదీష్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధక్షుడు మేక సంతోష్ కుమార్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈఓ మొగుళ్ళ నరసింహారెడ్డి,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మంగరాజు,మద్దూరు దూల్మిట్ట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు కంతారెడ్డి జనార్ధన్ రెడ్డి,దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి,పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ హరికృష్ణ,రైతు వేదిక కార్యాలయంలో ఏవో రామకృష్ణ, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎస్ఓ అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచ్లు గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం,పీఏసిఎస్ వైస్ ఛైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, మద్దూరు ఎంపీటీసీ బొప్పె కనుకమ్మలద్నూరు ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య పాల్గొన్నారు

నవతెలంగాణ దుబ్బాక రూరల్: నూతన అక్బర్ పేట్ భూంపల్లి (ఉమ్మడి దుబ్బాక మండల) మండల పరిధిలోని చిన్న నిజాంపేట గ్రామంలో సర్పంచ్ షేర్ల రచన కైలాష్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దేశం కోసం ప్రాణా త్యాగాలు చేసిన వీరుల అమరత్వాన్ని గుర్తు చేసుకున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ, ప్రభుత్వ కార్యలయాలు, విద్యాలయాలు,ప్రధాన కూడళ్ల వద్ద ప్రజాసంఘాలు,కార్మిక సంఘాలు జాతీయ జెండాను అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎగురవేశారు. అయా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల ప్రధాన విధుల గుండా జాతీయ జెండాలతో ర్యాలి నిర్వహించి జాతీయ సమైక్యతను చాటుతూ ప్రత్యేకార్షణగా నిలిచారు.మేరీ మాతీ..మేరా దేశ్ కార్యక్రమంలో మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల అవరణంలో నాటిన మొక్కల వద్ద సర్పంచ్ ద్యావనపల్లి మంజుల జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం పంచాయితీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి పారిశుధ్య కార్మికులతో మొక్కల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ లో 77 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో, పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వై ఎస్ చైర్మన్ అనిత రెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు. ఆర్ డి ఓ కార్యాలయంలో ఆర్డీవో బెన్ శాలెం జాతీయ జెండాను ఆవిష్కరించారు.హుస్నాబాద్ ఎస్ ఐ తోట మహేష్ పోలీస్ సిబ్బందితో జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్ రెడ్డి, ఆర్ ఐ ఎస్ఎయ్య తదితరులు పాల్గొన్నారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో సిఐ ఎర్రల కిరణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్ , ఏ ఎస్ ఐ మనెమ్మ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గ్రామాలలో సర్పంచ్ లు గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, ఏపీవో పద్మ, ఎంపీ ఓ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రవీందర్రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి ,సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -సిద్దిపేటరురల్: మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 77 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వంద ప్లేట్లు పంపిణీ చేశారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చిన గ్రామ అభివృద్ధికి యువశక్తి యూత్ సభ్యులు ముందుండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అన్నారు. సర్పంచ్ గోపని లక్ష్మి మల్లయ్య ఎంపిటిసి ఎర్ర ఎల్లం, మాజీ సర్పంచ్ లు దేవేందర్ రెడ్డి, రాజమహమ్మదు, ఉప సర్పంచ్ కనకయ్య, అసోసియేషన్ సభ్యులు దబ్బేట మహేష్, సల్మాన్ ఖాన్, అశోక్ బాబు,స్వామి,బోల్లం వెంకటేష్, ప్రశాంత్, నరేష్, నాగరాజు, నరేష్, అరవిందు, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్లో సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి సంస్థ కార్యాలయం వద్ద గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి. వైస్ చైర్మన్ జాకీర్. ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి పంగ మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గజ్వేల్ పట్టణంలో మార్కెట్ కార్యాలయం, వేజనాన్ వెజ్ మార్కెట్ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ జండాను ఆవిష్కరించారు. కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ రాజమౌళి జాతీయ జెండా ఆవిష్కరించారు. మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, కమిషనర్ విద్యాధర్ పాల్గొన్నారు. గజ్వేల్ మండల పరిషత్ కార్యాల యం వద్ద ఎంపీపీ అమరావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి పంగ మల్లేశం, వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, ఎంపీడీవో మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు. గజ్వేల్ పట్టణంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఇంటిలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, అంక్షేరెడ్డి, గుంటుక శ్రీనివాస్, నాగరాజు, మల్లారెడ్డి, నక్క రాములు, మొనగారి రాజు, వహీద్ తదితరులు పాల్గొన్నారు. పిసిసి డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఇంటి వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, అజ్గర్, మమతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ, తెలంగాణ రక్షణ సమితి, ఇతర ప్రజా సంఘాల కార్యాల వద్ద జాతీయ జెండా నిష్కరించారు. గజ్వేల్ పట్టణంలో కోర్టు, ప్రభుత్వ ఆసుపత్రి, ఎస్ టి ఓ, తాసిల్దార్, వివిధ శాఖల కార్యాల వద్ద సంబంధిత శాఖ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు, అంతేకాకుండా పద్మశాలి, ముదిరాజ్ సంఘం, మున్నూరు కాపు, ఆరెకట్కే, భవన నిర్మాణ కార్మికులు, రజక, నాయి బ్రాహ్మణ, కుమ్మరి, కమ్మరి తదితర కుల సంఘాలు వారి వారి భవనాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు.



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల వద్ద గ్రామ సర్పంచ్ జెండా ఆవిష్కరించారు.కుల సంఘాలు,వివిధ రకాల యూనియన్, పార్టీల వద్ద అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. నంగునూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి,గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, ప్రాథమిక సహకార సంఘం వద్ద సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్,తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్,తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆర్.అనిల్ కుమార్, ఐకేపీ కార్యాలయం ఎదుట మహిళా అధ్యక్షురాలు పద్మ, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ జాప అరుణాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ చేసి ర్యాలీ నిర్వహించారు.వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగారి ఎంపీడీవో వేణుగోపాల్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,రైతు బంధు సమితి అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ తరపున దక్షిణాఫ్రికాలో జరిగే కాన్ఫరెన్స్ లో సి ఎం డి క్లబ్ అవార్డ్ కు ఎంపికయిన గజ్వేల్‌కు చెందిన రీజియన్ లయన్స్ క్లబ్ చైర్మెన్ గుడాల రాధాకృష్ణ , తన తోటి స్టార్ ఏజెంట్స్ తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో గుడాల పద్మజ, ప్రసాద్, గమిని వెంకటేష్, దుర్గా ప్రసాద్, శ్రీనివాస్, జానకి రామ్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ మిర్చి బండి అసోసియేషన్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జడ్పీటీసీ పంగ మల్లేశం, ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు సంతోష్ ,ప్రముఖ న్యాయవాది అశోక్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు ప్రవీణ్, నరేందర్, మిర్చి బండి అసోసియేషన్ అధ్యక్షుడు కండ్లకోయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆకుల సతీష్, సెక్రటరీ ముక్తార్, జాయింట్ సెక్రెటరీ మహేష్,సభ్యులు భాస్కర్, వినోద్, కరుణాకర్, రామచంద్రం, బాలకృష్ణ, రాజు, సత్యనారాయణ, కృష్ణ, గణేష్, చైతన్య, రాజేశం, రాజు, నర్సింలు, జహంగీర్,యాదగిరి, పాతుర్ సతీష్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన మర్కుక్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పాండుగౌడ్, తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు చంద్రశేఖర్ రావు, ప్రభుత్వం ఆసుపత్రి వద్ద డా.దీపా,పోలీసు స్టేషన్ లో ఎస్ఐ శంకర్,రైతు వేదిక వద్ద ఎవో నాగేందర్ రెడ్డి, అన్ని గ్రామపంచాయతి కార్యాలయాల వద్ద సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల అధ్యక్షులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్,ఎంపీడీవో ప్రవీణ్,ఎంపీవో రాజు లింగం, ఐకెపి ఎంపీఎం కిరణ్,ఈసీ రాజు, ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్,పశువైద్యాధికారి రమేష్,అంగన్‌వాడీ టీచర్స్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-చేర్యాల: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం చేర్యాల పట్టణంతోపాటు మండలం లో ఘనంగా నిర్వహించారు. చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ స్వరూప రాణి,మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసిల్దార్ కేదారి దయాసాగర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కరుణాకర్, పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ సత్యనారాయణ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం,చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, కొంగరి వెంకట మావో పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను సిద్దిపేట పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ జిల్లా కార్యాలయంలో , రాజకీయ పార్టీల జిల్లా కార్యాలయంలో, పాఠశాలలో, కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాం, జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ మున్సిపల్ కార్యాలయంలో, కమాన్ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండాను డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు ఇమామ్, బొమ్మల యాదగిరి, దరిపల్లి చంద్రం, మహేందర్, సూర్య వర్మ, లక్ష్మి, శంకర్, రాములు, బర్ల రామచంద్రం, బిక్షపతి, మిట్టపల్లి గణేష్, మధు, అనిల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సిద్దిపేటలోని ముస్తాబాద్ సర్కిల్ లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. నాయకులు కలిమొద్దీన్, గోపికృష్ణ, అంజి రెడ్డి, యాదగిరి, మైపాల్ రెడ్డి, వాహబ్, అజ్మత్, సాయి తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సీతా బాలు ఆధ్వర్యంలో స్థానిక హన్మనగర్18వార్డు లో77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, రాజు, మధు, కిషన్, రాములు, అనిల్, హరీశ్, చంద్రమ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మర్కుక్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద సాయిని మహేశ్ అద్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం దాత బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ప్రోత్సాహంతో క్రీడా సామాగ్రి సాయిని మహేష్ సౌజన్యంతో గ్రామ యువకులకు క్రికెట్,వాలీబాల్,ఫుట్ బల్ క్రీడా సామాగ్రిని ఎంపీపీ తాండ పాండు గౌడ్ ,,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి ,ఎంపీటీసిల ఫోరమ్ మర్కుక్ మండలాధ్యక్షులు కృష్ణ యాదవ్ ,గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ చారి, యువజన నాయకులు సతీష్ గౌడ్,దామోదర్ రెడ్డి,సంతోస్, భాస్కర్,రవి రాజు,క్రాంతి కుమార్, సంజీవరెడ్డి, ప్రవీణ్, రమేష్,బాలరాజు,శేఖర్,శ్రీపాల్, చింటూ, తదితరులున్నారు.

నవతెలంగాణ-మర్కుక్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా పోటీలలో రాణించాలని మర్కుక్ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. గత సంవత్సరం పదో తరగతిలో మొదటి రెండవ స్థానంలో నిలిచిన సురేందర్ సింగ్ ప్రణయ్ గౌడుల కు మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ , గ్రామ మీ సేవ నిర్వాహకులు సతీష్ గౌడ్ లు చోరో రూ. 5వేక చొప్పున నగదు అందజేశారు.వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి,ఆంజనేయులు, మీసేవ సతీష్, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వందన, లావణ్య, రమణారావు, సిద్దయ్య తదితరులున్నారు.

నవ తెలంగాణ ములుగు: స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొదట గ్రామపంచాయతీ వద్ద త్రివర్ణ పతాకం సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ ఎగురవేశారు. అంగన్వాడి వద్ద లలిత, అంబేద్కర్ విగ్రహం వద్ద ఎర్రోళ్ల నాగరాజు, క్రీడా ప్రాంగణం వద్ద జీడి కంటి హరీష్ మామిడి వాళ్ళ ప్రభుత్వ పాఠశాల వద్ద హెడ్మాస్టర్ వెంకటేశం త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూఎంతోమంది త్యాగమూర్తుల తో వచ్చిన ఈ స్వాతంత్రం సాధించుకున్నామని, వారి కలలకు అనుగుణంగా మనందరం నడవాలని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ రాజు గ్రామ పెద్దలు యువకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు,హార్డ్ వర్కర్ పండు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో బీసీ ఐక్యవేదిక వద్ద గజ్వేల్ పట్టణానికి చెందిన చిన్నారి మేఘన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. శివ శివ పాట మీద ఆమె నృత్యం సాగించారు. అతి చిన్న వయసులోనే చక్కగా నృత్యం చేయడం వల్ల చిన్నారికి భవిష్యత్ ఉందని అందరు కితాపించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన ఇటిక్యాల సంతోష్ చారి, ధనలక్ష్మి కూతురు మేఘన స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చదువుతున్నారు. పాఠశాలలో జరిగే కార్యక్రమానికి చిన్నారి మేఘన ముస్తాపై వెళ్తుండగా బీసీ కులాల ఐక్యవేదిక నిర్వాకులు ఆమెను వేదికపైకి ఆహ్వానించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చిన్నారి చేసిన నిత్యం పలువురి ఆకర్షించిందని చెప్పాలి.

నవ తెలంగాణ -గజ్వేల్ : భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రగతి జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులలో దేశభక్తి, జాతీయతా భావాలను పెంపొందించేటట్టే ఉద్దేశ్యంతో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని వారిలో కలిగించడం కోసం భారత మాత, మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ,పటేల్, సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్, భగత్ సింగ్, రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీ బాయి వంటి వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం జాతీయ జెండాను గజ్వేల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. రామకృష్ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, లెక్చరర్లు ఎల్లం, మహేష్, నాగేందర్, హరీష్, బిక్షపతి, అనిల్, కృష్ణ, శ్రీకాంత్, కల్పన, సుందన, ఎల్లం, నరేందర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యువెరియా నాజ్‌కు మంత్రి ఆత్మీయ కానుక

నవ తెలంగాణ - సిద్దిపేట



పట్టణంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బైపిసి ఫస్ట్ ఇయర్ చదువుతున్న జువేరియా నాజీ ఇటీవల విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం 440 మార్కులకు 431 మార్కులతో స్టేట్ లో 7వ ర్యాంక్ సాదించింది. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఉన్నత చదువుల్లో పైకి రావాలని, అందుకు పూర్తి సహకారం అందిస్తానని, రాష్ట్ర స్థాయి లో ర్యాంక్ సాధించినందు నా బహుమతిగా ల్యాప్ టాప్ అందిస్తానని మాట ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థినిని సన్మానించి, ల్యాప్ టాప్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, 43 వార్డు లో వార్డు కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం యాదవ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-మద్దూరు



బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు రెండు లక్షల ప్రమాద బీమా ఇవ్వడం సీఎం కెసిఆర్ గొప్పతనమని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామ శివారు బంజేరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గొడుగు రాములు,గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చందగా అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా రెండు లక్షల రూపాయలను చెక్కును అతని భార్య గొడుగు రేణుకకు అందించారు. వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ళ తిరుపతి రెడ్డి,వైస్ ఛైర్మన్ ఇర్రి రాజిరెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ జిలాని,మద్దూరు గ్రామ సర్పంచ్ కంతారెడ్డి జనార్ధన్ రెడ్డి,ఎంపీటీసీ బెప్పె కనకమ్మ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి నూతన బోరు

నవతెలంగాణ- దుబ్బాక



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 8 వార్డులో నీటి సమస్య ఉందని వార్డు ప్రజలు అడగ్గా నూతన బోరు వేయిస్తానని మాట ఇచ్చానని, ఇచ్చిన హామీ మేరకు తన సొంత ఖర్చులతో నూతన బోరును వేయించడం జరిగిందని కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ అన్నారు.మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో కౌన్సిలర్ బాలకృష్ణ గౌడ్ ప్రత్యేక సహకారంతో నూతన బోరును వేయించడం జరిగింది.8 వ వార్డులో ఎలాంటి సమస్యలున్నా తనకు చెప్పాలని వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.7వ వార్డు కౌన్సిలర్ దివిటి కనకయ్య,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,పలువురున్నారు.

10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొగుట



10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థులకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందిస్తానని ఎంపిటిసి వేల్పుల స్వామి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత మార్చ్ లో 10 వ తరగతి లో నర్మెట రోహిత్ రూ.5 వేలు,బాసర ట్రిబుల్ ఐటిలో సిటు సాధించిన 5 గురు విద్యార్థులకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జనవరి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంత మంది 10 జీపీఏ సాధిస్తే అంత మంది విద్యా ర్థులకు రూ.5 వేలు ఆర్థిక సహాయం చేస్తా నని చెప్పాను.స్వతంత్ర దినోత్సవం సందర్భంగా 10 జీపీఏ సాధించిన విద్యార్థికి, అలాగే బాసర ట్రిబుల్ ఐటిలో సిటు సాధించిన 5 విద్యార్థులకు రూ.5 వేలు మొత్తం రూ.10 ఆర్థిక సహాయం అందించానని తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంత మంది 10 జీపీఏ సాధిస్తే అంత మంది విద్యార్థుల కు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరినేని గోవ ర్ధన్ రెడ్డి,ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి,పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రామచంద్రారెడ్డి యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2022-2023 సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య తన తండ్రి గుజ్జుక సిద్దయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం బహుమతులను సర్పంచ్ జీడి కంటి సుదర్శన్ చేతుల మీదుగా అందజేశారు. పదో తరగతి పరీక్షలలో ప్రథమ,ద్వితీయ స్థానంలో ఉత్తమ ఫలితాలు సాధించిన రాపాక జోషిత కు 2016 రూపాయలు, కొన్నే అమూల్య కు 1016 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, బీఆర్ఎస్ మండల నాయకులు వుట్ల వెంకట రమణారెడ్డి,రాపాక బుచ్చిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య,ఎస్ఎంసి చైర్మన్ బొ పాకాల జయ,ఉపాధ్యాయ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT BHONGIR YADADRI BHONGIR DISTRICT

O.S.240 of 2020

Between :-

Chimmula @ Maddula Haritha .....Plaintiff

V/S

Chimmula Nagender Reddy & others .....Defendants

To

1) Mamilla Ashok S/o Narsaiah, Age: 43 years.
2) Telu Sowbhagyavathi, W/o Chandram, Age: 33 years.
3) Konduru Jagan Mohan Rao. S/o Not known to Plaintiff. Age: 57 years:
4) Vuskuri Renuka Rao, S/o Not known to Plaintiff. Age: 52 years

All are Occ: Agriculturists & R/o Karkapatla Village. Murkuk Mandal, Siddipet-District.

NOTICE

Take notice that the above named Plaintiff has filed the above suit against you and others for partition and separate possession of suit schedule immovable properties. and the same is posted to **24-08-2023** for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on the said date of hearing at 10.30 a.m.. either in person or through your Advocate, failing which, the case will be decided according to law.

//BY ORDER OF THE COURT//

Bhongir,
Dt.13-08-2023.

Sd/-
MEKA YADAGIRI REDDY,
B.A., LL.B.,
Advocate, # 6-2-783/1A,
Suryanagar Colony. Hyd-Road,
Nalgonda Town & District.








నరోత్తం సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలంలోని చింతల్‌గట్టు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస నాయకులు వై.నరోత్తం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి నరోత్తం ఆహ్వానించారు. చేరిన వారిలో కే.రాజు, ఏసురత్నం, యాదుల్లా, రాజు, ఎస్.జైపాల్, కె.రత్నం, సిరాజ్, అనిల్, రాజేందర్, చిన్న, రమేష్, అశోక్, కె.బన్ను ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవేలి క్రిష్ణ, రూప్సన్ తదితరులు పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బేగరీ ప్రవీన్ కూతురు ప్రన్విక పుట్టిన రోజు వేడుక కార్యక్రమం సోమవారం రాత్రి జరిగింది. ఈ వేడుకకు నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ నర్సింహరెడ్డి, బాచేపల్లి సర్పంచ్ పద్మబా పుసేటు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పట్లోళ్ల దుర్గారెడ్డి, బాచేపల్లి ప్రాథమిక సహకార చైర్మెన్ పట్లోళ్ళ సంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సంగారెడ్డి, చర్చిఫాథర్, తదితరులు పాల్గొన్నారు.





అన్ని రంగాల్లో రాణిస్తున్న మైనార్టీ గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-జహీరాబాద్

మైనార్టీ గురుకుల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఎంఈఓ బస్వరాజ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అల్గోల్ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన ఉత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ కళల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రైచల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ఎంపీడీఓగా వెంకట్‌రెడ్డికి అవార్డు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి ఉత్తమ ఎంపీడీఓ అవార్డును అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ, కలెక్టర్ శరత్, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ చేతుల మీదుగా వెంకట్‌రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.



ఉత్తమ ఉప తహసీల్దారుగా మధుకర్ రెడ్డి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల ఉత్తమ ఉప తహసీల్దారుగా మధుకర్ రెడ్డి అవార్డు అందుకున్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, జిల్లా కలెక్టర్ శరత్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలుగా లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

మండలంలో 773 మందికి లక్షలోపు రుణమాఫీ

నవతెలంగాణ-వట్ పల్లి

మండలంలోని పలు గ్రామాలకు చెందిన 773 మందికి లక్షలోపు రుణమాఫీ డబ్బులు బ్యాంకు ఖాతాలో పడ్డాయని.. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీజీవీబీ మేనేజర్ జనార్ధన్ మంగళవారం వెల్లడించారు. మండలంలోని ఏపీజీవీబీ బ్యాంకు పరిధిలో గల పోతులబొగుడ, మేడ్యంద, బూత్యూర్, గొర్రెకల్, దుద్యాల, వట్‌పల్లి గ్రామాల్లో 2100 రుణ ఖాతాలున్నాయి. అందులో ఈనెల 14 (సోమవారం) నాటికి లక్షలోపు రుణం గల 773 మందికి రూ.6.23 కోట్ల రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయన్నారు. రైతులు తమ తమ ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టాపాస్ బుక్కులు వెంట తీసుకువచ్చి బ్యాంకు సిబ్బందిని సంప్రదించిస్తే.. 2018 డిసెంబర్ 11 నాటికి ఏ రైతుకు ఎంత రుణ మాఫీ వచ్చిందో.. ఎంత మిగిలిందో తదితర బకాయి వివరాలను తెలుపుతారన్నారు. మిగిలిన 1300 పై చిలుకు రైతులకు కూడా సెప్టెంబర్ 2 కల్ల క్రాప్‌లోను రుణమాఫీ నిధులను విడుదల చేసి ప్రభుత్వం లక్ష్యాన్ని పూర్తి చేస్తుందన్నారు.



జహీరాబాద్ తహసీల్దార్‌గా రవీందర్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నూతన తహసీల్దార్‌గా ఎస్.రవీందర్ బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు వికారాబాద్ జిల్లాలోని నవాబ్పేట తహసీల్దార్‌గా పనిచేసిన ఆయన.. బదిలీపై ఇక్కడికి వచ్చారు. కాగా ప్రజలకు సేవ చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. సమస్యల పరిష్కారానికి నేరుగా తనను సంప్రదించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కోహిర్ మండలంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడారు. తదనంతరం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు పాటలు, నృత్యాలతో తమ ప్రతిభను చాటారు. విజేతలకు ప్రధాన ఉపాధ్యాయురాలు బహుమతులు అందజేశారు.

కల్యాణ లక్ష్మి, చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని గోసాయిపల్లి గ్రామానికి చెందిన అంజమ్మ కుమార్తె వివాహం ఇటీవల జరిగింది. అయితే ఆడపిల్ల వివాహానికి తల్లి కానుకగా కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన రూ.1,00,116 కళ్యాణ లక్ష్మీ చెక్కును నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడ పిల్లల తల్లితండ్రులకు షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మీ పథకాలు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్ సాయ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిపార్ట్మెంట్‌పై, పోలీస్ అధికారుల మనోభావాలు దెబ్బతీసే విధంగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఉమ్మడి మెదక్ జిల్లా హెూలీ సంఘం ప్రెసిడెంట్ దుర్గారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో సోమవారం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'కొంత మంది పోలీస్ అధికారులు బీఆర్ఎస్‌కు, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తొత్తులుగా వ్యవహరిస్తూ.. కాంగ్రెసు పార్టీ నాయకులను వేదిసున్నారు. అలాంటి పోలీసుల పేర్లను డైరీలో రాసుకొని పెట్టుకున్నా. 100 రోజుల్లో మా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. ఆ తరువాత పోలీసుల గుడ్డలు ఊడదీస్తాం' అని పరుష పదజాలంతో మాట్లాడడం సరికాదన్నారు. ఎవరైనా సరే పోలీస్ డిపార్ట్మెంట్‌పై అనుచిత వాక్యాలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఇలాంటి చర్యలతో పోలీసుల ఆత్మాభిమానాన్ని దెబ్బ తీస్తూ.. వారి సహనాన్ని పరీక్షించొద్దని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్ పైన చేసిన వాక్యాల పట్ల ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాలను అదుపు చేయడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు దేశంలోనే అత్యున్నత గుర్తింపు ఉందన్నారు. ఈ విషయాన్నీ ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ఎవ్వరు కూడా పోలీస్ అధికారుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ప్రవర్తించొద్దని హితవు పలికారు.



ఉత్తమ పిహెచ్‌సీ వైద్యుడిగా డాక్టర్ సీతారామరాజు



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల పిహెచ్‌సీలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను డాక్టర్ సీతారామరాజుకు ఉత్తమ సేవా పురస్కార అవార్డు దక్కింది. జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య ఉత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతారామరాజు మాట్లాడుతూ.. తనను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయత్రి దేవి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓ శంకర్ నాయకులకు, అవార్డు వచ్చే విధంగా సేవలు అందించిన పీహెచ్‌సీ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో తన పని విధానంలో ఇంకా మార్పులు తీసుకొచ్చి.. గ్రామీణ నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానన్నారు.

జీపీ కార్మికుల మిగతా డిమాండ్లను పరిష్కరించాలి

గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్, మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్, దహన సంస్కారాలకు రూ.10 వేల సాయం ఆదేశాలు జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ.. కార్మికుల మిగతా డిమాండ్లను కూడా పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల డిమాండ్లను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని ప్రకటించినట్టుగానే రాష్ట్ర సర్కారు తొలి అడుగు వేసిందని.. స్వాతంత్ర దినోత్సవం వేడుకల వేల కార్మికులకు తీపి కబురు అందించిందన్నారు. ఎల్ఐసి ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చేయించేందుకు అంగీకరించిందని.. ఆ ప్రీమియం డబ్బును గ్రామపంచాయతీ నిధుల నుంచి చెల్లించినట్టు ప్రకటించిందన్నారు. ఇది బాధిత కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేలా ఉందన్నారు. అలాగే పంచాయతీ



కార్మికులు ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు తక్షణం సహాయం కింద రూ.10 వేలు కూడా అందజేయునట్లు వెల్లడించడం అభినందనీయమన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు ఈ దశగా వెంటనే చర్యలు చేపట్టాలని నిబంధనలు, షరతులను పంచాయతీ కార్మికులకు నేరుగా తెలపాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు చొరవ తో రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ దహన సంస్కారాలకు తక్షణ సాయం డిమాండ్లను పరిష్కరించడాన్ని స్వాగతిస్తున్నామని.. అలాగే మిగతా డిమాండ్లను కూడా పరిష్కరించాలన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, పెన్నుల వితరణ



నవతెలంగాణ-జహీరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జహీరాబాద్‌లోని భవిత స్కూల్ విద్యార్థులకు ప్రకాష్ ఫ్రెండ్స్ టీమ్ అందరూ కలిసి ఎంఈఓ బస్వరాజ్ చేతులా మీదుగా బ్యాగులు, పెన్నులు అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బసవ రాజ్ మాట్లాడుతూ.. ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మిత్రులను అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుడు మురళి, విద్యార్థులు, వారి తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రేమ్, రాజు, ఏసొన్న , శ్రవణ్ , ఏలీయా, బాబు, కనకరాజ్, రాజు కుమార్,పురోత్తం, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీకాంత్‌కు ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ ఉత్తమ సేవా అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సంగారెడ్డిలో ఈ అవార్డును హోం మంత్రి చేతుల మీదుగా అందుకున్నట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కేసులు చేధించడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించినందుకు గాను ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. అవార్డుతో తన పని విధానాన్ని మెరుగుపరుచుకొని ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానన్నారు. అవార్డుకు ఎంపిక చేసినందుకు జిల్లా



ఎస్పీ రమణ కుమార్‌కు, జహీరాబాద్ డిఎస్పి రఘుకు కృతజ్ఞతలు తెలిపారు.



సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

ప్రభుత్వం సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ నేటి(బుధవారం) నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెకు సంబంధించిన నోటీసులు మండల తాసిల్దార్ గ్రేస్ బాయ్‌కు, మండల వైద్యాధికారులు వికాస్ వేదశ్రీలకు మంగళవారం అందజేశారు. ప్రభుత్వం జూలై 26న విడుదల చేసిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ నోటిఫికేషన్ను వెంటనే రద్దు చేయాలని.. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని మండల సంఘం అధ్యక్షురాలు సుభాషిని కోరారు. సెకండ్ ఏఎన్‌ఎంలు జ్యోతి, శివ లీల, నాగమణి, లలిత, రమాదేవి, సంతోష, రాణి తదితరులున్నారు.



నస్కల్‌లో మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రెండు గ్రామ మహిళా సంఘాల 2022-23 వార్షిక గ్రామ మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశాలను గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు సుమలత, హెమలత అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ దేశెట్టి సిద్ద రాము లలు, సర్పంచ్ పంగ కవిత, ఉపసర్పంచ్ తీగల జ్యోతి, ఏపి ఎం వెంకటస్వామి, సీసీ స్వరూప, వీవోఏలు రేణుక, నాగరాణి, గ్రామ సంఘం పాలక వర్గం స్వప్న, చంద్రకళ, అనిత, మండల సమాఖ్య పాలకవర్గం జ్యోతి, స్వప్న, రేవతి పాల్గొన్నారు.

ప్రతీ పేదవాడికి స్వాతంత్ర్య ఫలాలు అందేలా బీఆర్ఎస్ కృషి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి స్వాతంత్ర ఫలాలు అందే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. పటాన్ చెరు మండలం చిట్కుల్‌లో 50 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన తిరంగ జెండాను నీలం మధు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లే దేశంలో కూడా బీఆర్ఎస్ కీలకపాత్ర పోషించి స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందించేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళుతున్నారన్నారు. కాబట్టి మరోసారి బీఆర్ఎస్‌ను బలపరచాలన్నారు. రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా అభివృద్ధి పరుగులు పెట్టించడం ఒక్క కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణ, వెంకటేశ్,వెంకటేశ్, భుజాంగం, మురళీ, వెంకటేశ్, యాదగిరి, నర్సింగ్, ఆంజనేయులు, ఎంపిటిసిలు మాధవి, మంజుల,మాజీ సర్పంచ్ రవీందర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నారాయణ, వెంకటేష్,వి నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దీక్షతోనే 'తెలంగాణ' అవతరణం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామానికి చెందిన ఎస్ఎంఆర్ యువసేన సభ్యుడు సార లక్ష్మణ్ జన్మదినం పురస్కరిం చుకుని ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. జన్మదినం అంటే వేడుక జరుపుకోవడం కాదని గ్రామం కోసం చేయాలని తపనతోనే ఎస్ఎంఆర్ యువసేన సభ్యుడు ముందుకు వచ్చి ప్రతి జన్మదినం రోజు గ్రామం కోసం తపించడం గర్వించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ,నియోజవర్గ ప్రజల ఆశీస్సులతో ఎస్ఎంఆర్ యువసేన సభ్యుల కృషితో ప్రజలకు మంచి చేసే విధంగా ముందుకు నడుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ రెడ్డి, మల్లేష్, చిత్తరి, లక్ష్మణ్, నాయకులు రమేష్, సత్యం, నిరంజన్, లక్ష్మీ నారాయణ, నాగభూషణం, బాల్రం, శ్రీశైలం, శ్రీహరి, రాజు, జంగిర్, భాస్కర్, సాయి, శేఖర్, రాజు, సత్యా నారాయణ ఎంఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని భూత్యూరు గ్రామానికి చెందిన జర్నలిస్టు మోషే.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి ఐదో తరగతి వరకు గల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, టైలు, బెల్ట్‌లు అందజేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రధానోపాధ్యా యులు లక్ష్మణ్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశానికి ఎంపీపీ పత్రి కృష్ణవేణి నర్సింలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడారు. పుట్టి పెరిగిన గ్రామానికి ఎంతోకొంత సమాజ సేవ చేయడం కోసం ముందుకొచ్చిన మోషేను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ మాట్లాడుతూ.. ఎ విద్యాం స్థలకు అవసర కొరతను తెలుపగానే.. నేనున్నా నంటూ మోషే ముందుకొచ్చి ఇలాంటి సాయం చేయడం సంతోషకరమన్నారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు సురేఖ బుద్ధిరెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యముతో పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేయడం మంచి పరిణామమన్నారు. అనంతరం జర్నలిస్టులను, ప్రజాప్రతినిధులను, గ్రామ పెద్దలను, ఉపాధ్యాయ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్, సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ కార్యదర్శి బీరప్ప, అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్లు, బీఆర్ఎస్ నాయకులు వినోద్, సామయ్య తదితరులు పాల్గొన్నారు.

చల్మేడలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం నక్షత్ర యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ మేరకు ప్రథమ బహుమతి తుమ్మల సంధ్య, ద్వితీయ బహుమతి బొమ్మేన రాజ్యలక్ష్మి,తృతీయ బహుమతి బురాని రేణుకలకు నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పోటీలలో గెలుపొటములు ముఖ్యం కాదు.. వారిలోని కళను ప్రదర్శించడం ముఖ్యమన్నారు. అనంతరం నక్షత్ర యూత్ సభ్యులు జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, జాల పోచయ్య,తాడెం శ్రీకాంత్, భరత్, బొమ్మేన శ్రీనివాస్, శివ,లింగం,మహేష్,గరుగుల శ్రీనివాస్,యూత్ సభ్యులు శివ,అల్తాఫ్,రాజ్ కుమార్, శ్రీకాంత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కోసం కష్టపడి పనిచేసినా గుర్తింపు లేదు



నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్ (మనోహరాబాద్)

గ్రామ స్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్నా తమకు కనీసం గుర్తింపులేకుండా ఉందని.. గ్రామంలో జరిగే అధికార కార్యక్రమాలకు కూడా సమాచారం ఇవ్వలేదని, అలాంటపుడు గ్రామ కమిటీలు ఎందుకని దాసరి నరేష్ ముదిరాజ్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని కూచారం గ్రామంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. తాము గ్రామంలో ప్రజల మధ్య ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నట్టు తెలిపారు. అలాంటి తమకు కనీస సమాచారం లేకుండా మండల, జిల్లా నాయకులు గ్రామంలోకి వచ్చి ప్రభుత్వ పథకాలైన బీసిబంధు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతోనే గ్రామ కమిటీలకు అధ్యక్షులుగా నియమించారని కానీ అధికార కార్యక్రమాలకు మాత్రం పిలవకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అలాంటపుడు గ్రామ కమిటీలను ఎందుకు వేశారంటూ ఆవేదన వెలిబుచ్చారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి మూడో సారీ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రత్యర్థి పార్టీలకు కనీసం డిపాజిట్ కూడా రాకూడదనే లక్ష్యంతో తాము పార్టీ కోసం గ్రామ స్థాయిలో కష్టపడి పనిచేస్తున్నామన్నారు. ప్రజలను సమన్వయం చేస్తున్నామన్నారు. కమిటీ అధ్యక్షులు కేవలం పార్టీ మీటింగ్ లకు ప్రజలను తరలించేందుకే పనికి వస్తారా ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అంటే కొందరే కాదు అందరు కావాలని అని నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. గ్రామ కమిటీ అధ్యక్షులకు కనీస సమాచాం ఇవ్వకుండా విస్మరించడాన్ని త్వరలోనే రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ముదిరాజ్ కమిటీ మండల అధ్యక్షునిగా కృష్ణా ముదిరాజ్

నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండల ముదిరాజ్ అధ్యక్షుడిగా రాజిపేట గ్రామానికి చెందిన గాండ్ల కృష్ణ ముదిరాజ్‌కు మంగళవారం మెదక్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్‌లోని ముదిరాజ్ భవన్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి నియామక పత్రం అందజేశారు. నియామకమైన మండల అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ.. ముదిరాజులంతా ఐక్యతతో ఉండి పట్టుదలతో పనిచేయాలన్నారు. తెలంగాణలో ఎక్కువ శాతం ముదిరాజులు ఉన్నారని.. వారంతా ఐక్యతగా పనిచేస్తూ ముందుకెళ్లాలన్నారు. ఈ



కార్యక్రమంలో మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ స్వామి, ప్రధాన కార్యదర్శి బండి గోపాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-కొల్చారం

పెట్రోల్ దాడిలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. మృతుడి భార్య లావణ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తిమ్మక్కపల్లి ప్రవీణ్ (35) రెండు రోజుల క్రితం ఆస్తి కోసం సొంత అన్నను తమ్ముడు ప్రశాంత్‌తోపాటు తల్లి లక్ష్మీలు అర్ధ రాత్రి నిద్రిస్తున్న క్రమంలో పెట్రోల్ పోసి నిప్పంటించిన విషయం తెలిసిందే. అయితే రెండ్రోజులుగా చికిత్స పొందుతున్న ప్రవీణ్ పరిస్థితి విషమించడంతో మంగళవారం మరణించారు. మరణ వాంగ్మూలం ఆధారంగా కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు పంపారు





స్వర్ణప్రాషన్‌తో రోగనిరోధక శక్తి

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు
నవ తెలంగాణ - సిద్దిపేట

స్వర్ణప్రాషన్‌తో రోగనిరోధక శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ మల్టీ పర్పస్ హైస్కూలులో ఆరోగ్యశాఖ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కండ్ల కలక నివారణ మందుతో పాటు రోగ నిరోధక శక్తిని పెంపొందించే స్వర్ణప్రాషన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణప్రాషన్ ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడానికి ఉపయోగపడుతుందనీ తెలిపారు. గతంలో ఈ డ్రాప్స్ ని పిల్లలందరికీ క్రమం తప్పకుండా ఇచ్చేవారనీ, రూ.కోటి 10 లక్షలతో స్వర్ణప్రాషన్ తయారు చేసి ఉచితంగా పంచేందుకు ముందుకు వచ్చిన హరే కృష్ణ హరే రామ సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఆయుష్ కమీషనర్ హరి చందన, వార్డు కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లం యాదవ్, టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, హరే రామ హరే కృష్ణ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏ ఆపదొచ్చినా నేనున్నానంటూ..

ఏ ఆపదొచ్చినా నేనున్నానంటూ మంత్రి హరీశ్ అండగా నిలిచి, సమస్య పరిష్కారం చేసే సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో టీబీతో బాధపడుతున్న వారికి అండగా న్యూట్రిషన్ కిట్స్ అందించి, వారిలో మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. టీహెచ్ఆర్ న్యూట్రిషన్ కిట్స్ పేరిట నేరుగా పేషేంట్ల ఇంటింటికీ వెళ్లి వైద్య సిబ్బంది అందిస్తున్నది. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మంత్రి చొరవతో 200 మంది టీబీ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా టీహెచ్ఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీబీ పేషేంట్లకు సొంత ఖర్చుతో రూ.800 విలువ కలిగిన మందులను ప్రతినెలా 200 నుంచి 250 మందికి అందిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకులో రూ.500 వేస్తున్నట్లు, ఇప్పటికే టీబీ వ్యాధిగ్రస్తులకు 2850 మందికి కిట్స్ ఉచితంగా అందించినట్లు తెలిపారు. నాయకులు మోయిజ్, రియాజ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు ఐటీటవర్ నా కల

నవ తెలంగాణ కొండపాక

'ఐటీ టవర్ రావాలన్నది నా కల. ఇవాళ ఆ కల నిజంగా కళ్లకు కనబడుతున్నది. ఒక ప్రజాప్రతినిధి ప్రజల ఆకాంక్షలు అమలు చేస్తుంటే ఆ ప్రజాప్రతినిధికి మరింత శక్తి వస్తుంది' అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామ శివారులో నిర్మించిన ఐటీ టవరులో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ కుమార్, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ లతో కలిసి ఐటీ వెబ్ సైట్ ప్రారంభించారు. ఇటీవల 7 కంపెనీలు నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన ఉద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్స్ అందించారు. అంతకు ముందు ఐటీ కంపెనీ నిర్వాహకులు మాట్లాడుతూ 18 కంపనీలకు ఎంపికైన ఉద్యోగులకు టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు.

అక్టోబర్ నెలలోపు వెయ్యి మందికి ఈ ఐటీ టవర్ లో ఉద్యోగులుగా ఉంటారని పేర్కొన్నారు. కాగా న్యూజెర్సీ బేస్డ్, బెంగళూరు, చెన్నయ్ బేస్డ్ ప్రముఖ కంపనీ ప్రతినిధులు ప్రభాకర్, స్వామినాథన్ లు సిద్ధిపేట యువతలో చాలా టాలెంట్ ఉన్నదని, తమ కంపనీల్లో మరికొంత మందికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.



స్వతంత్ర దినోత్సవ సంబరాలు ఎవరికి వారే ఎమునా తీరే..



నవతెలంగాణ-తొగుట

దేశ ప్రజలంతా సమాక్యంగా జరుపుకునే పండుగ లు మండలంలో వేరు,వేరు వేడుకలు నిర్వహించుకుంటున్నారు. మంగళవారం మండలంలో ఘతం రిపబ్లిక్, స్వతంత్ర దినోత్సవం చాలా ఘనం గా నిర్వహించుకునేవారు. పాఠశాల నుండి విద్యా ర్థులు జై జై మాతా.. భారత్ మాతా.. జై జవాన్.. జై కిసాన్ నినాదాలు చేస్తూ తిరిగేవారు. అన్ని రంగాలలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతున్న తరుణంలో జాతీయ పండుగలను జాతరాల నిర్వహించు కోకుండా విడివిడిగా జరుపుకోవడం వల్ల ఐక ముత్యం కొరవడిందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు,పిఏసీఎస్, ఏఎంసి, చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, అధికారులు మొదటగా పోలీస్ స్టేషన్, చివరగా తహసీల్దార్ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరించి ఉత్సవాలు ఘనంగా నిర్వ హించేవారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా కార్యాలయాలలో వారి సిబ్బంది,అధి కారులు జండా ఆవిష్కరించారు.ఇలా చేయడం వల్ల మండల కేంద్రంలో విద్యార్థులు లేకుండా అధికారులు ఎవరికి వారే వేరు,వేరుగా ఉత్సవాలు చేయడం సరి కాదని ప్రజలు వాపోతున్నారు.మరో సారి ఇలా జరుగకుండా అందరూ కలసి కట్టుగా చేసేలా చూడాలని కోరుతున్నారు.పోలీసు స్టేషన్ లో సిఐ కమలాకర్,ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి,తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇంచార్జ్ తహసీల్దార్ మహమ్మ ద్ జహీర్, పిఏసీఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి జండా ఆవిష్కరించారు.గ్రామాలలో సర్పంచ్ లు ప్రాథ మిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ప్రధా నోపాధ్యాయులు జండా ఆవిష్కరించారు.ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ లు,పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్ లు,పాలక వర్గం,యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకునికి మాతృవియోగం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రా నికి చెందిన కాంగ్రెస్ సీని యర్ నాయకుడు ముస్త్యాల యాదగిరి తల్లి ఎల్లమ్మ (55) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మంచాల చిరంజీవులు ఎల్లమ్మ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటం శ్రీనివాస్, తుమ్మలపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దళిత బంధు అందరికీ వర్తింపచేయాలి



నవతెలంగాణ కొండపాక

దళిత బంధు పథకాన్ని అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసన కార్యక్రమం కొండపాకలో కొనసాగుతోంది. మంగళవారం దళితులంతా కలిసి వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. దళిత బంధు అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరినీ ఎంపిక చేసి ఇవ్వాలని కోరారు. నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయకుమార్, ఏర్పుల మల్లేశం మద్దతు తెలిపారు.

ఘనంగా గీసు మల్లేష్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని సిఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మర్కుక్ ఎస్సీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు గీసు మల్లేష్ జన్మదిన సందర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదేవపూర్ పీఏసీఎస్ జగదేవపూర్ వైస్ చైర్మన్ బాలరాజు, ఎర్రవల్లి సర్పంచ్ మొండి భాగ్య బిక్షపతిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకయ్య,శ్రీశైలం, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు అవులకాడి పరుశు రాం,బాలచంద్రం,కుంట సత్యం, స్వామి,గోదా అంజనేయులు,చెన్నారెడ్డి, నరే ష్ రెడ్డి, మాజీ ఎంపీటీసి వెంకటయ్య, భాస్కర్, కోమ్మురయ్య, బాబుయాదవ్, కుంట శ్రీనివాస్, శేఖర్, జంగుల్, తదితరులున్నారు.

రైతులతో ఆత్మీయంగా ముచ్చటించిన మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్ది పేట రైతుబజార్ లో మంత్రి హరీశ్‌రావు మంగళవారం కాసేపు కలియతిరిగారు. రైతులతో గిరాకీ ఎట్లుందంటూ... మీ బిడ్డ ఎం చడవుతుందంటూ.. ఆత్మీయంగా ముచ్చటించారు.. విఠలాపూర్ గ్రామానికి చెందిన వజ్రవ్వ తో మంత్రి ముచ్చటించారు. ఏ ఊరు అమ్మ అంటూ ఆత్మీయంగా అడుగుతూ గిరాకీ ఎట్లుంది..ఉరులో చెరువులు నిండినియా ఎట్లా నిండాయి.. ఎండాకాలం లో గిన్నీ నీళ్ల చూసావా అని మంత్రి అడిగారు. నవ్వుతూ సార్ 'గిన్నేళ్లల్ల గిన్నీ నీళ్ల ఎప్పుడు చూడలే సారు.. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తళ్ళు దుంకినాయ్ సారు.. చాలా సంతోషం ఉందంటూ సమాధానం ఇచ్చారు. మీకు ఎందుకు ఓట్లు ఎయ్యం సార్.. మల్ల మీకే మిమ్మల్ని గెలిపిస్తాము. అంటూ సమాధానం ఇచ్చింది.. మూడు గంటలు అన్నోళ్లను గెంటేసుడే సార్.. లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన మాల్యాల రాజ్యలక్ష్మి చిక్కుడుకాయలు తరాజు లో కూరగాయలు జోకుతుంది. ఎంత ధర అంటూ ఆత్మీయంగా ఆమె దగ్గరికి మంత్రి వెళ్లాడు.. కాసేపు ముచ్చటించారు.. కూరగాయలు బాయ్ కాడనే పండిస్తున్నవా.. కరెంట్ ఉంటుందా అని అడిగారు.. 24 గంటల కరెంట్ ఉంటుంది సార్ అంటూ సమాధానం ఇచ్చింది.. మరి వాళ్లేవాలో మూడు గంటలు చాలు అంటున్నారు మరి ఎం అంటావ్ అని మంత్రి అడగగా... మూడు గంటలు వాళ్ళ కు కావాలి కావొచ్చు సర్.. మనకు అవుతే 24 గంటల కరెంట్ కావాలి సార్..మంచిగుంది సర్.. 3 గంటలనోళ్లను గెంటేద్దాం సర్... 'అని మంత్రి తో రాజ్యలక్ష్మీ అన్న మాటలకు మంత్రి ఆశ్చర్య పోయారు. మా బిడ్డను మన మెడికల్ కాలేజ్ లో డాక్టర్ చేపిస్తా సర్.. కోదండరావు పల్లి గ్రామానికి చెందిన బొంగురం రజిత రైతు తో మంత్రి ముచ్చటించారు.. గిరాకీ ఎట్లుంది అంటూ.. మీ పిల్లలు ఎం చదువుతున్నారు..!! మా కొడుకు ఇంజనీరింగ్ సర్.. బిడ్డ నీట్ కోచింగ్ పంపిస్తున్న సర్.. డాక్టర్ మన మెడికల్ కాలేజ్ లో చదివిస్తా అంటూ సమాధానం ఇచ్చారు.. మంచి కాలం అవుతుంది సార్.. నీళ్ల నిండుగా ఉన్నాయ్ సర్.. మాకు సంతోషం అవుతుం దన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

ఇటీవల చేర్యాల పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉడుముల భాస్కర్ రెడ్డిని చేర్యాల పిఎసిఎస్ డైరెక్టర్లు వెలుగల శ్రీనివాస్, బోడిగం జ్యోతి-మహిపాల్ రెడ్డి, మెరుగు కృష్ణ, కొమ్ము రవిలు చేర్యాల పట్టణంలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సందుల సురేష్, యువజన కాంగ్రెస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు బుడిగే రమేష్ పాల్గొన్నారు.


నచ్చిందే చేయండి.. ఎదుటివారిని ప్రేమించండి



నవతెలంగాణ-పటాన్‌చెరు

మనకు నచ్చిందే చేయాలని.. ఎప్పుడు ఎదుటివారిని అనుసరించి ముందుకు సాగొద్దని ప్రముఖ చలన చిత్ర దర్శకులు శేఖర్ కమ్ముల తెలిపారు. మంగళవారం 77వ స్వతంత్రం దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని నందిగామ రెసోనెన్స్ గురుకుల క్యాంపస్‌లో జరిగిన వేడుకలో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎదుటి వారు ఏదో సాధించారు మనం అదే సాధించాలన్న దక్పథం మంచిది కాదని, మనకంటూ ఒక అభిప్రాయం ఉండాలని ఆ దిశగానే ముందుకు సాగాలన్నారు. ఎదుటివారిని ప్రేమించడం విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, అలాగే ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు.రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛను సాధించడానికి మన పూర్వీకులు చేసిన గొప్ప త్యాగాలను మరువ లేనివన్నారు. ఇటువంటి వేడుకల ద్వారా మన గతాన్ని గౌరవించడమే కాకుండా, దేశ అభివద్ధికి సానుకూలంగా దోహదపడేలా భావి తరాలకు స్ఫూర్తినిస్తుం దన్నారు. రెసోనెన్స్ రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైనప్పటి నుంచి 150 పైగా కేంద్రాలతో 87 నగరాల్లో దేశవ్యాప్తంగా విస్తరించి ఉందని. 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వటం జరిగిందని. ఇప్పటి వరకు మూడు లక్షలకు పైగా ఐఐటీ, నిట్, మెడికల్ ర్యాంకర్లను తయారు చేసిందన్నారు. అనంతరం పలు రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు.

ఘనంగా సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

నారాయణరావుపేట మండల కేంద్రంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బుగ్గ రాజేశ్వర సన్నిధిలో అభిమానులు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు కొనయగారి ఎల్లయ్య, బుగ్గా రాజేశ్వర ఆలయ కమిటీ చైర్మెన్ పూసల కిసాన్, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు స్వప్న ప్రభాకర్, కొమిరె ప్రకాష్, ఆకుల సతీష్, సంతోష్, గణేష్, సంతోష్, ఆకుల భాస్కర్, హర్ష వర్ధన్, అరవిందురెడ్డి, మహేష్ రెడ్డి, చంద్రశేఖర్, బిక్షపతి, మధు, రాకేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే సంస్థ ప్రధాన లక్ష్యం



నవతెలంగాణ వర్గల్

కార్మికుల సంక్షేమం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని సూరజ్ బిల్డ్ ఖాన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ అమిత్ కుమార్, సేఫ్టీ మేనేజర్ కేసి షాజీ, హెచ్ ఆర్ మేనేజర్ అనారోమల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం వర్గల్ శివారులోని సూరజ్ సంస్థ ఆవరణలో స్వాతంత్ర్య సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్మికులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నీటిశుద్ధి యంత్రం అందజేత



నవతెలంగాణ-తొగుట

ఉద్యోగుల సహకా రంతో ప్రాథమిక పాఠశాల విద్యా ర్థుల కోసం వాటర్ ప్యూరిఫైని ఏర్పాటు చేశా మని సర్పంచ్ చెత్రి రాజవ్వ మల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని వరదరాజు పల్లి గ్రామంలో గ్రామ ఉద్యోగుల సహకారంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం వాటర్ ప్యూరిఫై ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, ఉద్యోగులతో కలిసి వాటర్ ప్యూరిఫై ని ప్రారంభిం చారు. అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ విద్యా ర్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానంలోకి ఎద గాలని,మంచి ఉద్యోగాలు సాధించాలని సూచిం చారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు ,గురువులకు మంచి పేరు తేవాలని కోరారు. మానవసేవే మాధ వసేవ అని తెలియజేస్తూ పేద విద్యార్థులకు తోచి న విధంగా ప్రతి ఒక్కరు తమ వంతు సహాయం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెత్రి రాజవ్వ, ప్రధానోపాధ్యా యులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ బైరయ్య వైస్ చైర్మన్ సంతోష్ రెడ్డి, ఉపసర్పంచ్ రామవ్వ, పాఠశాల ఇతర ఉపా ధ్యాయులు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యో గులు లక్ష్మణ్, రేణుక, దయానంద్ రెడ్డి, స్వాతి, బాల కిషన్, లావణ్య, నవీన్ రెడ్డి, బిక్షపతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ఆర్‌కే స్ కొండపాక మండల అధ్యక్షులుగా జక్కుల కిషన్



నవ తెలంగాణ - సిద్దిపేట

బి ఎన్ ఆర్ కే ఎస్ కొం డపాక మండల అధ్యక్షులుగా జక్కుల కిషన్ ఎంపికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షులు దబ్బల శ్రీశైలం తెలిపారు. మంగ ళవారం జిల్లా కార్యాలయంలో నియామక పత్రం అందించి, నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. బిఎన్ఆర్‌కేఎస్ కొండపాక మండల ప్రధాన కార్యదర్శిగా కాసరాజు, ఉపాధ్యక్షులుగా చిలుముల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా కనకరావు, నబీ పాషా, సెక్రటరీగా రామచంద్రం, కోశాధికారిగా యాద మల్లయ్య ప్రచార కార్యదర్శిగా నరసయ్య బాలకృష్ణ, సలహాదారులుగా బాలకృష్ణ, వేణు, శ్రీనివాస్, మల్లేశంలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు ఈర్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

నాడు నాటిన మొక్క నేడు చెట్టు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్‌లోని మదర్సాలో మంగళవారం 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. బీఆర్ ఎస్ యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం గజ్వేల్ పట్టణంలో మదర్సా ప్రాంగణంలో మదర్సా చైర్మన్ హైదర్ పటేల్ కోరిక మేరకు హరితహారంలో నాడు నాటిన మొక్కలు పెద్దగా పెరిగి నేడు చెట్లుగా మారి చల్లని నీడను ఇస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. మదర్సా చైర్మన్ హైదర్ పటేల్,బి ఆర్ ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కొమరవెల్లి ప్రవీణ్, ఉత్తునూరి సంపత్, గాడిపల్లి బలరాం, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు కొందరికేనా..?



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం కొంద రికేనా అంటూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజ గోపాల్ పేట గ్రామ పంచాయతీ ప్రధాన చావిడీ వద్ద మంగళవారం దళితులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన దళితులు గ్రామ పంచాయతీ వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. గ్రామంలో పేదలకు కాకుండా లీడర్లకు లీడర్ల అనుచరులకు పంచుకుంటున్నారని దళిత సంఘం నాయకులు మండిపడ్డారు.గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరిపి అర్హులైన పేద దళితులకు లేదంటే అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముంద్రాతి లింగం, సయ్యద్ రమేష్, మహేష్, తలారి రమేష్, బాలకృష్ణ, రామచంద్రం, రాము, వీరయ్య, మల్లయ్య ,ముక్క అనిల్, ప్రభు పాల్గొన్నారు.

చౌటపల్లిలో గొర్రెల పంపిణీ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన 19 యూనిట్ల గొర్రెలను సర్పంచ్ గద్దల రమేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన యాదవ రైతులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం పశు వైద్యాధికారిని గ్రామానికి రప్పించి గొర్రెల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోశెట్టి, గెంటే ఐలయ్య, యాదవ సంఘం సభ్యులు ముడికె రాజయ్య యాదవ్,ఆవుల వెంకటరాజు యాదవ్,గేంటే మహేష్ యాదవ్,కుక్కల కేదారి యాదవ్,కుక్కల అశోక్ యాదవ్,గ్రామ పంచాయతీ సిబ్బంది పర్శరాములు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్వరలోనే ఐటీఐ కళాశాల భవనం



నవతెలంగాణ- దుబ్బాక

కొన్నేళ్లుగా ఇరుకు రూముల్లో కొనసాగుతున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు తాను గెలిచాక సొంత భవనాన్ని మంజూరు చేయించి నూతన భవన నిర్మాణం పనులను చేపట్టామని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రిన్సిపాల్ వెంకటరమణతో కలిసి ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, దుబ్బాక, కుకునూర్ పల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు చెందిన విద్యార్థులు గత మార్చి-జూలై నెలల్లో ప్రసాద్ సీడ్స్ అన్న కంపెనీకి తమ నైపుణ్యాల్ని అందించడం జరిగిందని,ఇందుకు ప్రసాద్ సీడ్స్ వారు సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబుల్) కింద దుబ్బాక ,కుకునూరుపల్లి ఐటిఐ కళాశాలలకు రూ.3.2 లక్షలను ఇవ్వడం జరిగిందన్నారు.అందులో భాగంగా దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు ఐదు కంప్యూటర్లు,ఒక ఆరో ప్లాంట్,ఒక ఇన్వర్టర్,ఒక ప్రింటర్ ను అందించడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనులు 90 శాతం వరకు పూర్తయినట్లు వెల్లడించారు.ఆగస్టు నెలాఖరుకల్లా మిగతా పది శాతం పనులు పూర్తవుతాయని తెలిపారు.ఎమ్మెల్యే వెంట బిజెపి నాయకులు,కార్యకర్తలు,ప్రభుత్వ ఐటిఐ కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



నవ తెలంగాణ- దుబ్బాక

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం (పిఏసిఎస్) కా ర్యాలయంలో చైర్మన్ శేర్ల కైలాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,16 ,19 వార్డుల కౌన్సిలర్లు దేవుని లలిత చంద్రయ్య,ఎంగారి స్వప్న రాజిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు చెలుకల మధుసూదన్ రెడ్డి,భిక్యా,గుండవెల్లి ఎల్లారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు,పిఏసిఎస్ ఆఫీసు సిబ్బంది మోహన్,వేణు పలువురు పాల్గొన్నారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డు కార్యాలయం వద్ద 10, 11 వార్డుల కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్ వేర్వేరుగా జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఆర్ పిలు శ్యామల, సునీత, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ శివకుమార్, ఎంపీపీఎస్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ, జెడ్ పిహెచ్ఎస్ పిఈటి,బిఆర్ఎస్ నాయకులు,10, 11 వార్డుల ప్రజలు పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ,మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఎంఈఓ జోగు ప్రభుదాస్, ఏపీఎం దాకయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ ు పాల్గొన్నారు.

ఆవాలతో జాతీయ జెండా



నవ తెలంగాణ- గజ్వేల్

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 10కిలోల ఆవాలతో 10 అడుగుల ఎగురుతున్న జాతీయ పతాక చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుడు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు.

బాధిత కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన యాళ్ల ఎల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే.మంగళవారం పీఏసీఎస్ చైర్మన్,మాజీ జెడ్పీటీసీ తన్నీరు శరత్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఉప సర్పంచ్ భాస్కర్,రెడ్డి జేఏసీ నాయకుడు చెన్నారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలతో ఉంటూ.. ప్రజల మధ్యనే నిద్రపోతూ..



నవతెలంగాణ -గజ్వేల్

శాసనసభ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడనే భోజనాలు చేసి నిద్రపోతున్నారు, పల్లె ప్రజలతోనే మమేకమై వారి ఇళ్లలోనే నిద్రపోతున్నారు. పార్టీలో గొడవలు ఎలా ఉన్నా ఆయన మాత్రం గత ఆరు నెలలుగా ఇంటింటా కాంగ్రెస్ పేరుట అన్ని గ్రామాలను చుట్టేస్తున్నారు. రాత్రి వేళలో ప్రజలు ఇండ్లలోనే భోజనాలు చేసి నిద్రపోతున్నారు. ఆయనతోపాటు ఆయన కూతురు సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకురాలు అంక్షారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో మొత్తం తొమ్మిది మండలాలు ఉండగా ప్రతి మండలంలో మొదటి దశగా అన్ని మండలాలు చుట్టేశారు. మనోహరాబాద్ నుండి ప్రారంభమైన ఇంటింటికి కాంగ్రెస్ ఇప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఆయా మండలాల పార్టీ నాయకులు నర్సారెడ్డికి వెన్నంటుమిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఉదయం ఆరు గంటల ప్రారంభమై రాత్రి ఒంటిగంట వరకు ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాత్రి ఒంటిగంటకు ప్రచారం ఎక్కడ ముగుస్తుందో అదే ఇంటిలో నర్సారెడ్డి నిద్రపోతున్నారు. దీంతో ప్రజల నుండి ఇంటింటా కాంగ్రెస్కు అపూర్వ స్పందన వస్తోంది. ఉదయం లేచి ఆరు గంటలకే ప్రచారం ప్రారంభిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కర పత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రజలకు వివరిస్తున్నారు. ఈ ప్రచారంలో పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి,కుకునూరుపల్లి మండలాధ్యక్షుడు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి,ములుగు మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త,తూప్రాన్ మండలాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,గజ్వేల్ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, వర్గల్ మండలాధ్యక్షుడు సందీప్ రెడ్డి, జగదేవ్ పూర్ మండలాధ్యక్షుడు కేసిరెడ్డి రవీందర్ రెడ్డి,మనోహర బాద్ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి,కొండపాక్ మండలాధ్యక్షుడు లింగరావు,మర్కుక్ మండలాధ్యక్షుడు కనకయ్య గౌడ్,గజ్వేల్ టౌన్ ప్రెసిడెంట్ మోనగారి రాజు,ప్రధానకార్యదర్శి నక్క రాములు గౌడ్,ఎర్రవల్లి ఎంపిటిసి పావని రెడ్డి,తీగుల్ ఎంపిటిసి మంజుల,పీర్లపల్లి ఎంపిటిసి కె.మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకుడు శివారెడ్డి,వహీద్ ఖాన్, క్యాసారం బాబా,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో బీసీ కులాల ఐక్య వేదిక ఉద్యమం



నవ తెలంగాణ- గజ్వేల్

స్వాతంత్ర్య ఉద్యమ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉ ద్యమాలను స్ఫూర్తిగా తీసు కొని గజ్వేల్ నియోజకవ ర్గంలో బీసీ కులాల ఐక్యవేదిక ఉద్యమాన్ని ఉధ్రుతం చేస్తామని గజ్వేల్ నియోజకవర్గం కన్వీనర్ కామల్ల ఐలయ్య అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక ఇందిరాపార్క్ వద్ద బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గం నుండి దాదాపు వందల మంది బీసీ కులాలు తరలి రావడం జండా కార్యక్రమం విజయవంతం చేశారు.. స్వాతంత్ర ఉద్యమ ఫలితాన్ని తెలంగా ణ రాష్ట్ర సాధన ఉద్యమ ఫలితాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న కాలంలో బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధ్రితం చేస్తామన్నారు. స్వాతంత్ర ఫలితాలు బీసీ వర్గాలకు అందడం లేదని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు గాడి పల్లి భాస్కర్, సింగం సత్తయ్య కొట్టాల యాదగిరి, కళ్యాణ్ కార్ నర్సింగారావు, సినిమా డైరెక్టర్ రోషి రెడ్డి, శ్రీధర్, సుభాష్ చంద్రబోస్, పులి బాలచంద్రం, ఆర్యే శ్రీనివాస్, రాజేశం, దుర్గాప్రసాద్, రామకోటి రామరాజు, నాయిని యాదగిరి, గుంటుక శ్రీనివాస్, బిక్షపతి, గాడి పల్లి శ్రీనివాస్, గాడి పల్లి అనూఫ్, చిక్కుడు రాములు, మామిడి రాములు, పరమేశ్వర్ చారి, రాజారాం, నాగులు, రేగొండ, ఇక్బాల్, రహీం, నరేష్, ఆర్యే శ్రీనివాస్, ప్రభాకర్, పేర్ల శ్రీనివాస్, మనోహర్ యాదవ్, రామచంద్ర చారి, మామిడి బిక్షపతి, నాగులు తదితరులు పాల్గొన్నారు.


బీసీలకు అధిక స్థానాలు కేటాయించాలి



నవతెలంగాణ -గజ్వేల్

వచ్చే శాసనసభ ఎన్ని కలతో పాటు పార్లమెంటు, ఎమ్మెల్సీ ఇతర కార్పొరేషన్ చైర్మన్ ల భర్తీ చేయడంలో బీసీ కులాలకు రిజర్వేషన్ల ప్రకారం అన్ని పార్టీలు కేటా యించాలని గజ్వేల్ బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ములుగు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ కమెల్ల ఐలయ్య , నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, బీసీ నేత నర్సింగరావు డిమాండ్ చేశారు. మం గళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా జరుగుతున్న బీసీ కులాల ఐక్య వేదిక సమావేశానికి అన్ని పార్టీల నాయకులు హాజరు కావడం శుభదినం అన్నారు. కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక సభ్యులు గుంటుక మల్లేశం, గుంటుక శ్రీనివాస్, పులి బాలచంద్రం, రాజేశం, ఇక్బాల్, రహీం, నాగులు, రేగొండ, గాడి పల్లి శ్రీనివాస్, గాడి పల్లి అను, గుంటుక బిక్షపతి ,ఆర్యే శ్రీనివాస్, నరేష్, రామ్ చంద్ర చారి, శ్రీధర్, ప్రభాకర్ ,పరమేశ్వర్ చారి, మంగలి నరసింహులు, పూల సత్యం పాల్గొన్నారు.

ఎన్నారైలతో పాఠశాలలో అభివృద్ధి పనులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన ఎన్నారైలు ముస్కు లోకేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డిలు కలిసి పాఠశాలలో చదువుతున్న 220 మంది విద్యార్థులకు ష్యా సాక్సుతో పాటు తల్లిదండ్రులు లేని 24 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్‌లను అందజేశారు. పాఠశాలలో త్వరలో ప్రారంభించే కంప్యూటర్ విద్యకు సంబంధించిన ఉపాధ్యాయున్ని నియమించి ప్రతినెల జీతం ఇవ్వడానికి వారు అంగీకరించారు. పాఠశాల శాశ్వతదాత ఎన్నారై పెడుతల బాలమణి- ప్రతాప్ రెడ్డి రూ.70 వేల తో పాడైపోయిన కంప్యూటర్లను బాగు చేయించి, మార్చి 2023లో పాఠశాల నుండి అత్యధిక గ్రేడ్ సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు అందజేశారు. తలుపులూరి బాలరాజు, శ్రీనివాస్ చారి, కేశవరెడ్డి వెంకట నరసింహారెడ్డి విద్యార్థులకు నగదు అందజేశారు. అదే గ్రామానికి చెందిన బండోజు భాస్కరాచారి ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పిల్లలందరికీ పెన్నులు, గ్రేడ్ పాయింట్స్ వచ్చిన విద్యార్థులకు డిక్షనరీ లు అందించారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు పదివేల రూపాయలను పాఠశాలకు ప్రకటించారు. ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, ఎంపీటీసీ కమర్ సుల్తానా, ఉపసర్పంచ్ మీస రవితేజ, ఎస్ఎంసి చైర్మన్ చింతల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.